ప్రజాశక్తి

ఆదివారం 15 సెప్టెంబర్ 2024 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

స్పష్టత వచ్చాకే తుది నిర్ణయం

- జనసేనలో చేరే విషయంపై మాజీ మంత్రి యోచన
- పవన్‌తో భేటీ అయ్యాక ఇచ్చే హామీలతోనే ఏదైనా...



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వైసిపి వీడతారనే ప్రచారం తీవ్రమైంది. అన్ని రాయబారాలూ ముగిసిపోయాయి. పార్టీ అధ్యక్షుడు జగన్‌తో భేటీ అయ్యారు. ఆయన వ్యవహారశైలి నచ్చకనే బాలినేని బయటకు వెళ్లిపోవాలనే ఆలోచనకు వచ్చారు. ఏకపక్ష నిర్ణయాలతో పాటు రాజకీయంగానూ, ఆర్థికంగానూ తనను నష్టపరిచారనే అభిప్రాయంలో మాజీ మంత్రి బాలినేని గట్టిగా ఉన్నారు. దీనిపైనే తీవ్ర అసంతృప్తితో ఉన్న బాలినేనిని అధిష్టానం ఏ మాత్రం సంతృప్తిపరిచి దారికి తెచ్చుకోలేకపోయింది. మంత్రి పదవి నుంచి తప్పించినప్పటి నుంచే బాలినేని అధినేతపై గుర్రుగానే ఉన్నారు. అప్పటి నుంచీ పార్టీ పెద్దలకు, ఆయనకు మధ్య చెలరేగిన అసంతృప్తి జ్వాలలు చివరికి పార్టీని వీడే పరిస్థితికి తెచ్చాయంటున్నారు. ఇక ఆయన వైసిపిని వీడితే ఏ పార్టీలో చేరతారనేదీ ఇప్పటికే ప్రచారంలో ఉంది. సన్నిహితులకు ఆయన స్పష్టత ఇచ్చారు. ఆయన ఆలోచనలో ఉన్న జనసేనలో చేరే విషయంపైనా ఆచీతూచీ అడుగులు వేస్తున్నారు. పార్టీ వీడే ఆలోచనలో ఉన్నప్పటికీ జనసేనలో చేరే విషయంపై మాత్రం ఇంకా స్పష్టతకు రాలేదు. తుది నిర్ణయం తీసుకోలేదు. జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌తో భేటీ అయ్యాక ఆయన ఇచ్చే హామీలతోనే తుది నిర్ణయం తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నారు. ఇదే విషయం సన్నిహితులకు చెబుతున్నారు. పార్టీలో చేరేటప్పుడు ఎటువంటి హామీలు, రాజకీయ భవితవ్యంపై స్పష్టత లేకుండా చేరితే తనతో పాటు తన వెంట చేరిన నేతలూ ఇబ్బందులు పడాల్సి వస్తుందనే ఆలోచనలో ఉన్నారు. కార్పొరేటర్లకూ ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. వారం రోజుల్లో ఏదో ఒక నిర్ణయానికి రావచ్చని భావిస్తున్నారు. జనసేన అధ్యక్షుడితో భేటీ ఎప్పుడు? ఎలా? ఎక్కడ.? ఉంటుందనే దానిపైనా ఉత్కంఠగానే ఉంది. ఇక ఒంగోలులో ఆయనకూ, ఆయన రాజకీయ ప్రత్యర్థుల మధ్య ఉప్పూనిప్పూగానే పరిస్థితి కొనసాగుతోంది. ఎమ్మెల్యే దామచర్లతో పాటు జనసేన నేతలు, బాలినేని మధ్య బాగా దూరం ఉంది. ఆరోపణలు, ప్రత్యారోపణలతో వాతావరణం అప్పుడప్పుడూ వేడెక్కుతోంది. ఆయన చేరికపై అడ్డుకట్ట వేసేందుకు ప్రయత్నాలు ▶ 3లో

నకిలీల దెబ్బ..!

- నాసిరకం మిర్చి మొక్కలతో తీవ్రంగా నష్టపోతున్న రైతులు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ



నర్సరీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నర్సరీల్లో పెంచిన మిరప మొక్కలంటే రైతులకు నమ్మకం. కొన్ని నర్సరీల నిర్వాహకులు అన్నదాతల నమ్మకాన్ని సొమ్ము చేసుకునేందుకు మోసాలకు పాల్పడుతున్నారు. రూ.లక్షలు వెచ్చించి పంట సాగు చేస్తే పంట చేతికి వచ్చే నాటికి నారు లోపాలు బయటపడుతున్నాయి. ఇదేమని అన్నదాత ప్రశ్నిస్తే సక్రమంగా సాగు చేయనందునే అలా జరిగిందని నర్సరీల యాజమాన్యాలు తిరిగి చెబుతున్నారు. నర్సరీల నిర్వహణపై నిఘా పెట్టాల్సిన అధికారులు నామమాత్రపు పరిశీలనతోనే సరిపుచ్చుతున్న నేపథ్యంలో అన్నదాతలకు తీరని నష్టం కలుగుతోంది.

నిర్వహణ లోపాలు..

షేడ్ నెడ్ నర్సరీల్లో మిర్చి మొక్క నాటితే చీడపీడలను తట్టుకొని అధిక దిగుబడులు ఇస్తోంది. రెండు దశాబ్దాల నుంచి మిరప రైతులకు ఎంతో మేలు చేస్తోంది. ఈ పద్ధతిని ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. మిరప రైతులంతా ఈ విధానానికి అలవాటు పడటంతో నర్సరీ మొక్కలకు డిమాండ్ పెరిగింది. ఫలితంగా ప్రైవేటు నర్సరీలు కుప్పలు తెప్పలుగా పుట్టుకొచ్చాయి. ఇదే అదనుగా కొందరు నకిలీ విత్తనాలను మొక్కలుగా పెంచి రైతులకు అంటగడుతూ మోసాలకు పాల్పడుతున్నారు. మరికొందరు కనీస నిబంధనలు పాటించడం లేదు.

తూతూమంత్రంగా పర్యవేక్షణ..

యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని యర్రగొండపాలెం మండలంలో 10, పుల్లలచెరువులో 30, త్రిపురాంతకంలో 40, పెద్దారంఈడులో 30, పెద్దదోర్నాలలో 10 చొప్పున మొత్తం 120 ప్రైవేటు నర్సరీలున్నాయి. ఇందులో వంద నర్సరీలు మాత్రమే లైసెన్సులు కలిగి ఉన్నాయి. మిగతా 20 నర్సరీలకు లైసెన్సులు లేవు. జిల్లాలో యర్రగొండపాలెం నియోజకవర్గం వెనుకబడినది అయినప్పటికీ జిల్లా మొత్తంలోనే ▶ 3లో

అనారోగ్య కారణాలతో..

తండ్రీకొడుకుల ఆత్మహత్య

▲ 3వ పేజీ





గాయపడిన కార్యకర్తలు

నిమజ్జనోత్సవంలో

ఘర్షణ

- టిడిపికి చెందిన 10 మందికి, వైసిపికి చెందిన ముగ్గురికి గాయాలు

▲ 3వ పేజీ



పాకల తీరానికి నిమజ్జనానికి వచ్చిన గణనాథులు

తీరంలో నిమజ్జన సందడి

- పాకలకు తరలిన 200 విగ్రహాలు
- పోలీసుల భారీ బందోబస్తు

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండలంలోని పాకల సముద్ర తీరానికి శనివారం నాడు వినాయక విగ్రహాలు భారీగా తరలివచ్చాయి. శనివారం నాటికి వినాయక చవితి పూర్తయి ఎనిమిది రోజులు కావడంతో గ్రామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి.. ఊరేగింపులతో సందడి చేశారు. శుక్రవారం ఉదయం నుంచి శనివారం రాత్రి వరకు 200 వినాయక విగ్రహాలు నిమజ్జనం చేశారు. ఎస్ఐ మహేంద్ర రామాయపట్నం మెరైన్ ▶ 3లో



నిమజ్జనానికి తీసుకెళుతున్న దృశ్యం

వరద బాధితులకు సాయం

ఆల్ఫా ఒలింపియాడ్ స్కూల్ ఆధ్వర్యంలో..

ప్రజాశక్తి-పామూరు

విజయవాడ వరద బాధితులకు పామూరు ఆల్ఫా ఒలంపియాడ్ స్కూల్ ఆధ్వర్యంలో రూ.75 వేల విరాళం శనివారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి అందజేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు దాతలుగా ముందుకు రావడం అభినందనీయమని ఆయన స్కూల్ యజమానిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఏఎంసీ కాబోయే చైర్మన్ యారవ శ్రీనివాసరావు, టీచర్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ జయరాంరెడ్డి, సుధాకర్, వెంకట్రావు పాల్గొన్నారు.

మహారాజ శ్రీదర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No:388/2023

IN

O.S.No:13/2021

బిట్వీన్:
కూరాకుల వెంకటరత్నం మరియు ఇతరులు .... పిటీషనర్లు/వాదులు
వర్సెస్
పాపనబోయిన వెంకటరత్నం (డైడ్) మరియు ఇతరులు ..... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

నోటీసు

To
R9) జమ్మల శివ, భర్త **Not Known**
ఆర్/ఒ లంకోజనపల్లి రోడ్డు, దర్శి టౌన్
మరియు మండలం, ప్రకాశం జిల్లా

పై దావాలో 16వ ప్రతివాది చనిపోయినందున అతని వారసులను చేర్చమని పిటీషన్ దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపించిననూ నోటీసుతీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ నిమిత్తం వాయిదా తేది : 26-09-2024 వేసియున్నారు. ఆరోజు ఉదయం 10.30 ని.లకు పై కోర్టు యెదుట మీరు స్వయంగా గాని న్యాయవాది గాని హాజరు పడి మీ ఆక్షేపణలు తెలియ పరచగలరు.లేని యెడల మీ పరోక్షమందు పిటీషను తీర్మానించబడునని తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది : 26-09-2024
దర్శి
తేది : 14-09-2024 **గడ్డి శ్రీనివాసులు**
పిటీషనర్ల తరుపు న్యాయవాది
దర్శి, ప్రకాశం జిల్లా
సెల్ : 9441125875

మహారాజ శ్రీదర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No:386/2023

IN

O.S.No:13/2021

బిట్వీన్:
కూరాకుల వెంకటరత్నం మరియు ఇతరులు .... పిటీషనర్లు/వాదులు
వర్సెస్
పాపనబోయిన వెంకటరత్నం (డైడ్) మరియు ఇతరులు ..... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

నోటీసు

To
R9) జమ్మల శివ, భర్త **Not Known**
ఆర్/ఒ లంకోజనపల్లి రోడ్డు, దర్శి టౌన్
మరియు మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబర్ దావాలో 16వ ప్రతివాది చనిపోయినందున ఎల్ఆర్ పిటీషన్ మరియు అబేట్‌మెంట్ పిటీషన్ దాఖలు చేయుటలో జరిగిన ఆలస్యం మన్నించమని కోరి పిటీషన్ దాఖలు చేసి నీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ మీరు నోటీసు తీసుకోనక కాలయాపన చేయు చున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ నిమిత్తం వాయిదా తేది : 26-09-2024కి వేసినారు. ఆ రోజు ఉదయం 10.30ని.లకు పై కోర్టు ఎదుట మీరు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని హాజరు పడి మీ ఆక్షేపణలు తెలియపరచగలరు. లేని యెడల మీ పరక్షమందు పిటీషన తీర్మానించ బడునని తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది : 26-09-2024
దర్శి
తేది : 14-09-2024 **గడ్డి శ్రీనివాసులు**
పిటీషనర్ల తరుపు న్యాయవాది
దర్శి, ప్రకాశం జిల్లా
సెల్ : 9441125875

మహారాజ శ్రీదర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No:387/2023

IN

O.S.No:13/2021

బిట్వీన్:
కూరాకుల వెంకటరత్నం మరియు ఇతరులు .... పిటీషనర్లు/వాదులు
వర్సెస్
పాపనబోయిన వెంకటరత్నం (డైడ్) మరియు ఇతరులు ..... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

నోటీసు

To
R9) జమ్మల శివ, భర్త **Not Known**
ఆర్/ఒ లంకోజనపల్లి రోడ్డు, దర్శి టౌన్
మరియు మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబర్ దావాలో 16వ ప్రతివాది చనిపోయినందున అతని వారసులు చేర్చమని పిటీషన్ దాఖలు చేయటం ఆలస్యమైనందున శ్రీకోర్టువారు 16వ ప్రతివాదిని దావా నుండి అబేట్ చేయడమైనది. కావున అబేట్‌మెంట్ రద్దుచేయమని పిటీషన్ దాఖలు చేసి నీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ మీరు నోటీసు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ నిమిత్తం వాయిదా తేది : 26-09-2024కి వేసినారు. ఆ రోజు ఉదయం 10.30 ని.లకు పై కోర్టు ఎదుట మీరు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని హాజరు పడి మీ ఆక్షేపణలు తెలియపరచగలరు. లేని యెడల మీ పరక్షమందు పిటీషన తీర్మానించబడునని తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది : 26-09-2024
దర్శి
తేది : 14-09-2024 **గడ్డి శ్రీనివాసులు**
పిటీషనర్ల తరుపు న్యాయవాది
దర్శి, ప్రకాశం జిల్లా
సెల్ : 9441125875

మహారాజ శ్రీదర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No:385/2023

IN

O.S.No:13/2021

బిట్వీన్:
కూరాకుల వెంకటరత్నం మరియు ఇతరులు .... పిటీషనర్లు/వాదులు
వర్సెస్
పాపనబోయిన వెంకటరత్నం (డైడ్) మరియు ఇతరులు ..... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

నోటీసు

To
R9) జమ్మల శివ, భర్త **Not Known**
ఆర్/ఒ లంకోజనపల్లి రోడ్డు, దర్శి టౌన్
మరియు మండలం, ప్రకాశం జిల్లా

పై దావాలో 1ప్రతివాది చనిపోయినందున ఆమె వారసులను చేర్చమని పిటీషన్ దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపించిననూ నోటీసుతీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ నిమిత్తం వాయిదా తేది : 26-09-2024 వేసియున్నారు. ఆరోజు ఉదయం 10.30 ని.లకు పై కోర్టు యెదుట మీరు స్వయంగా గాని న్యాయవాది గాని హాజరు పడి మీ ఆక్షేపణలు తెలియ పరచగలరు.లేని యెడల మీ పరోక్షమందు పిటీషను తీర్మానించబడునని తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది : 26-09-2024
దర్శి
తేది : 14-09-2024 **గడ్డి శ్రీనివాసులు**
పిటీషనర్ల తరుపు న్యాయవాది
దర్శి, ప్రకాశం జిల్లా
సెల్ : 9441125875

మహారాజ శ్రీదర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No:383/2023

IN

O.S.No:13/2021

బిట్వీన్:
కూరాకుల వెంకటరత్నం మరియు ఇతరులు .... పిటీషనర్లు/వాదులు
వర్సెస్
పాపనబోయిన వెంకటరత్నం (డైడ్) మరియు ఇతరులు ..... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

నోటీసు

To
R9) జమ్మల శివ, భర్త **Not Known**
ఆర్/ఒ లంకోజనపల్లి రోడ్డు, దర్శి టౌన్
మరియు మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబర్ దావాలో 1 ప్రతివాది చనిపోయినందున ఎల్ఆర్ పిటీషన్ మరియు అబేట్‌మెంట్ పిటీషన్ దాఖలు చేయుటలో జరిగిన ఆలస్యం మన్నించమని కోరి పిటీషన్ దాఖలు చేసి నీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ మీరు నోటీసు తీసుకోనక కాలయాపన చేయు చున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ నిమిత్తం వాయిదా తేది : 26-09-2024కి వేసినారు. ఆ రోజు ఉదయం 10.30ని.లకు పై కోర్టు ఎదుట మీరు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని హాజరు పడి మీ ఆక్షేపణలు తెలియపరచగలరు. లేని యెడల మీ పరక్షమందు పిటీషన తీర్మానించ బడునని తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది : 26-09-2024
దర్శి
తేది : 14-09-2024 **గడ్డి శ్రీనివాసులు**
పిటీషనర్ల తరుపు న్యాయవాది
దర్శి, ప్రకాశం జిల్లా
సెల్ : 9441125875

మహారాజ శ్రీదర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No:59/2021

IN

O.S.No:13/2021

బిట్వీన్:
కూరాకుల వెంకటరత్నం మరియు ఇతరులు .... పిటీషనర్లు/వాదులు
వర్సెస్
పాపనబోయిన వెంకటరత్నం (డైడ్) మరియు ఇతరులు ..... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

నోటీసు

To
R9) జమ్మల శివ, భర్త **Not Known**
ఆర్/ఒ లంకోజనపల్లి రోడ్డు, దర్శి టౌన్
మరియు మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబరు పిటీషనలో పిటీషనర్లు /వాదులు మీపైన మరియు మరికొంతమంది పైన బాగా పంపిణీ పరిహారం పొందగోరి దావాను దాఖలు చేసియున్నారు. మరియు దావా తీర్మానము అయ్యేంత వరకు దావా షెడ్యూలు ఆస్తులను మీరు గాని మీ యిలాకా వారు గాని ఇతరులకు పరాధీనం చేయకుండా ఇంజక్షన్ పరిహారం పొందగోరి పై నెంబరు పిటీషన్‌ని దాఖలు చేసి మీకు ఎన్ని పర్యాయ ములు నోటీసులు పంపించిననూ మీరు నోటీసులు తీసుకొనక కాలాయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ నిమిత్తం వాయిదా తేది : 26-09-2024 కి వేసియున్నారు. ఆరోజు ఉదయం 10.30 ని.లకు పై కోర్టు యెదుట స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని హాజరు పడి మీ ఆక్షేపణలు తెలియపరచగలరు. లేని యెడల మీ పరోక్షమందు పిటీషన్ తీర్మానించబడునని తెలియపర చడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది : 26-09-2024
దర్శి
తేది : 14-09-2024 **గడ్డి శ్రీనివాసులు**
పిటీషనర్ల తరుపు న్యాయవాది
దర్శి, ప్రకాశం జిల్లా
సెల్ : 9441125875

మహారాజశ్రీ మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. నెం: 411/2023

పల్లపాటి హరిప్రసాదరావు .... వాది
వర్సెస్
బైరపోగు క్రిష్ణయ్య ...... ప్రతివాది

టు,
బైరపోగు క్రిష్ణయ్య, తండ్రి: చిన్న యల్లమంద
నివాసం: యల్లలచెరువు గ్రామం,
సంతమాగులూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాను, వాది మీపై ప్రామిసరీ నోటు బాకీ రాబట్టు నిమిత్తం దావా వేయగా కోర్టు వారు ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపినా నీకు ముట్టని కారణంగా పేపరు ప్రకటన కొరకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున తేదీ: 24-09-2024న ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా లేదా వకీలు ద్వారా హాజరై నీ ఆక్షేపణలను పై కోర్టులో తెలుపుకొనవలెను. లేనిచో నీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 24-09-2024 **ఇ.శారద,**
మార్కాపురం **అడ్వకేట్, మార్కాపురం.**

మహారాజశ్రీ మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. నెం: 367/2022

మొగిలి లక్ష్మినరసమ్మ .... వాది
వర్సెస్
పగడాల పాపిరెడ్డి .... ప్రతివాది

టు,
పగడాల పాపిరెడ్డి, తండ్రి: లక్ష్మయ్య
అలియాస్ లక్ష్మిరెడ్డి
నివాసం: వై.చెర్లోపల్లి గ్రామం,
పెద్దదోర్నాల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాను వాది మీపై ప్రామిసరీ నోటు బాకీ రాబట్టు నిమిత్తం దావా వేయగా కోర్టు వారు ఎన్ని పర్యాయములు దావా నోటీసులు పంపగా, నీకు ముట్టని కారణంగా పేపరు ప్రకటన కొరకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున తేదీ: 03-10-2024న ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా లేదా వకీలు ద్వారా పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో నీ పరోక్షమందు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 03-10-2024 **ఇ.శారద,**
మార్కాపురం **అడ్వకేట్, మార్కాపురం.**

మహారాజ శ్రీదర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No:384/2023

IN

O.S.No:13/2021

బిట్వీన్:
కూరాకుల వెంకటరత్నం మరియు ఇతరులు .... పిటీషనర్లు/వాదులు
వర్సెస్
పాపనబోయిన వెంకటరత్నం (డైడ్) మరియు ఇతరులు ..... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

నోటీసు

To
R9) జమ్మల శివ, భర్త **Not Known**
ఆర్/ఒ లంకోజనపల్లి రోడ్డు, దర్శి టౌన్
మరియు మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబర్ దావాలో 1 ప్రతివాది చనిపోయినందున ఆమె వారసులు చేర్చమని పిటీషన్ దాఖలు చేయటం ఆలస్యమైనందున శ్రీకోర్టువారు 1ప్రతివాదిని దావా నుండి అబేట్ చేయడమైనది. కావున అబేట్‌మెంట్ రద్దుచేయమని పిటీషన్ దాఖలు చేసి నీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ మీరు నోటీసు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ నిమిత్తం వాయిదా తేది : 26-09-2024కి వేసినారు. ఆ రోజు ఉదయం 10.30 ని.లకు పై కోర్టు ఎదుట మీరు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని హాజరు పడి మీ ఆక్షేపణలు తెలియపరచగలరు. లేని యెడల మీ పరక్షమందు పిటీషన తీర్మానించబడునని తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది : 26-09-2024
దర్శి
తేది : 14-09-2024 **గడ్డి శ్రీనివాసులు**
పిటీషనర్ల తరుపు న్యాయవాది
దర్శి, ప్రకాశం జిల్లా
సెల్ : 9441125875

పబ్లిక్ నోటీసు

ప్రకాశం జిల్లా, కనిగిరి పట్టణం, కాసా రామయ్య కుమారుడు శ్రీనివాసులు సంజాయిషి మేరకు ఇందుమూలముగా యావన్మందికి తెలియ జేయునది ఏమనగా:-

నోటీసు షెడ్యూలు స్థిరాస్తి మా క్లయింట్ తే:21-04-1994దిన శ్రీఇందూరు రామచంద్రరెడ్డి గారి కుమారుడు బలరామిరెడ్డి గారి వద్ద నుండి రిజిస్టర్ విక్రయ దస్తావేజు నెం.532/1994 ద్వారా కొనుగోలు చేసుకొని షెడ్యూలు ఆస్తికి యజమాని అయిఉన్నారు. సదరు ఒరిజినల్ దస్తావేజులు పోయినందున మా క్లయింట్ దస్తావేజు యొక్క నకలు పొంది యున్నారు. సదరు ఒరిజినల్ దస్తావేజు ద్వారా ఎవరైనా ఎలాంటి లావాదేవీలు జరిపినచో, సదరు లావాదేవీలు చట్ట ప్రకారంగా చెల్లనేరవనియు మరియు నగదు లావాదేవీలు మాక్లయింటుకి ఎలాంటి బాధ్యుడు కాదని తెలియజేయడమైనది.

ఇట్లు
అబ్దుల్ గఫార్.షేక్
అడ్వకేట్, కనిగిరి
సెల్:9441786390

మహారాజ శ్రీదర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No:40/2016

బిట్వీన్:
ఇస్తాలమూడి కోటిరెడ్డి వగైరాలు ....వాదులు
వర్సెస్
పోలంరెడ్డి కోటేశ్వరమ్మ వగైరాలు .....ప్రతివాదులు

నోటీసు

To
D8) పోలంరెడ్డి వెంకటరెడ్డి, తండ్రి ముసలయ్య,
బక్కిరెడ్డిపాలెం గ్రామం, హెచ్/ఒ దేవరపాలెం,
చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా
D9) పోలంరెడ్డి సుబ్బారెడ్డి, తండ్రి ముసలయ్య,
బక్కిరెడ్డిపాలెం గ్రామం, హెచ్/ఒ దేవరపాలెం,
చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా

పైనెంబరు దావాలో మీరు డి8,డి9 ప్రతివాదులు అయినందున మీకు నోటీసు నిమిత్తం పై నెంబరు దావా వాయిదా తేది : 03-10-2024న వేసియున్నారు.కాబట్టి మీరు పై కోర్టులో స్వయంగా గాని లేదా లాయర్‌ద్వారా గాని హాజరుతేది : 03-10-2024న ఉదయం 10.30ని.లకు హాజరై మీ యొక్క వాదనలు దాఖలు చేసుకోనవచ్చును. లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడును.

// శ్రీయుత కోర్టు వారి అనుమతితో //
వాయిదా తేది : 03-10-2024
దర్శి
తేది : 14-09-2024 **మల్లెల పట్టాభిరామిరెడ్డి**
వాదుల తరుపు న్యాయవాది
దర్శి, ప్రకాశం జిల్లా
సెల్ : 8465092935

మహారాజ శ్రీదర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No:80/2020

O.S.No:40/2016

బిట్వీన్:
ఇస్తాలమూడి కోటిరెడ్డి వగైరాలు ....పిటీషనర్స్
వర్సెస్
పోలంరెడ్డి కోటేశ్వరమ్మ వగైరాలు ....రెస్పాండెంట్స్

నోటీసు

To
R8) పోలంరెడ్డి వెంకటరెడ్డి, తండ్రి ముసలయ్య,
బక్కిరెడ్డిపాలెం గ్రామం, హెచ్/ఒ దేవరపాలెం,
చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా
R9) పోలంరెడ్డి సుబ్బారెడ్డి, తండ్రి ముసలయ్య,
బక్కిరెడ్డిపాలెం గ్రామం, హెచ్/ఒ దేవరపాలెం,
చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబరు I.A.No:80/2020 లో మీరు ఆర్8,ఆర్9 రెస్పాండెంట్లు అయినందున మీకు నోటీసు నిమిత్తం పై నెంబరు పిటీషన్ వాయిదా తేది : 03-10-2024న వేసియున్నారు.కాబట్టి మీరు పై కోర్టులో స్వయంగా గాని లేదా లాయర్‌ద్వారా గాని హాజరుతేది : 03-10-2024న ఉదయం 10.30 ని.లకు హాజరై మీ యొక్క వాదనలు దాఖలు చేసుకోనవచ్చును. లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడును.

// శ్రీయుత కోర్టు వారి అనుమతితో //
వాయిదా తేది : 03-10-2024
దర్శి
తేది : 14-09-2024 **మల్లెల పట్టాభిరామిరెడ్డి**
పిటీషనర్స్ తరుపు న్యాయవాది
దర్శి, ప్రకాశం జిల్లా
సెల్ : 8465092935

పోరాట యోధుడు సీతారాం ఏచూరి

యుటిఎఫ్ నాయకుల ఘన నివాళి

ప్రజాశక్తి -గిద్దలూరు రూరల్

గిద్దలూరు యుటిఎఫ్ కార్యాలయంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ గిద్దలూరు డివిజన్ కార్యదర్శి తొలిచూరి అవులయ్య అధ్యక్షతన సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శి సీతారామ్ ఏచూరి సంతాప సభ నిర్వహించారు. సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతి తెల్పుతూ నివాళులర్పించారు. ఈ సభలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం.సత్యనారాయణ రెడ్డి, యుటిఎఫ్ నాయకులు కె.సుధాకర్‌రెడ్డిలు మా ట్లాడుతూ దేశవ్యాప్తంగా జరిగిన వివిధ ఉద్య మాలకు సీతారం ఏచూరి నాయకత్వం వహిం చారని, అనేక కమ్యూనిస్టు దేశాల నాయకులతో సన్నిహిత సంబంధాలు



గిద్దలూరులో నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్కె మాబు

ఉన్నాయన్నారు. భారతదేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో అన్యోన్యంగా ఉండే వ్యక్తి సీతారాం ఏచూరి అన్నారు. వారి మరణం వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటన్నారు. ఈ సంతాప సభలో వివిధ ప్రజా సంఘాల నాయకులు పి.శ్రీనివాసులు, ఎస్కె సమీరా, కుమారి, బి.పూర్ణ చంద్రరావు, డివి నరసింహ మూర్తి, అల్లం రంగస్వామి, బి.ఈశ్వర్, జి.విశ్రాంతమ్మ తదిత రులు పాల్గొన్నారు.

మద్దిపాడు: దేశంలోనీ అనేక సమస్యల మీద సీతారాం ఏచూరి రాజీలేని పోరాటం చేశారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ స భ్యులు ఎస్.కె మాబు అన్నారు. మండల కేం ద్రమైన మద్దిపాడులో ఏచూరి సంతాప సభ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాబు మాట్లాడుతూ సీతా రాం ఏచూరి మరణం సిపిఎం ఉద్యమానికే కాకుండా



కొండపిలో నివాళులర్పిస్తున్న నాయకులు

వామ పక్ష ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. నియంత పాలనకు వ్యతిరేకంగా ఏచూరి చూపిన బాటలో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు ఇండియా కూటమిని ఏర్పాటు చేయడంలోనూ ఏచూరి ఎంతో కృషి చేశారన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, మండల కార్యదర్శి ఉబ్బా ఆదిలక్ష్మి, వెంకటేశ్వర్లు, ఖాసిం, చిన్న, బాబ్జి, కాకుమాను సుబ్బారావు, దొడ్డవారిపాడు సర్పంచ్ శ్రీరామమూర్తి, రిటైర్డ్ ఎంప్లాయిస్ ఎలమంద, గంగిశెట్టి నరసింహారావు, కటకం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నీటి సంఘం మాజీ ఉపాధ్యక్షుడు

బాల సుబ్బారావు మృతి

ప్రజాశక్తి-మార్కాపురం



బాలసుబ్బారావు (ఫైల్)

మార్కాపురం మండలంలోని బోడపాడు గ్రామానికి చెందిన నీటి సంఘం మాజీ ఉపాధ్యక్షుడు పొట్టి బాలసుబ్బారావు (88) శనివారం మృతి చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. ఆయన వ్యాపారిగా రాణించారు. ఆయన కుమారుడు పొట్టి సుబ్బారావు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు.



ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి - మద్దిపాడు

రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందగా మరో ముగ్గురు గాయపడ్డారు. ఈ ఘటన మండల పరిధిలోని లింగంగుంట శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ శివరామయ్య వివరాలు ప్రకారం గ్రామంలోని టీ జంక్షన్ వద్ద ఆటోను జెసిబి ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న పెద్దకొత్తపల్లి గ్రామానికి చెందిన మంద నాగమ్మ, మరో ముగ్గురు మహిళలు గాయపడ్డారు. చికిత్స నిమిత్తం రిమ్స్ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ నాగమ్మ మరణించింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

స్పష్టత వచ్చాకే తుది నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నారు. ఇదే విషయాన్ని బాలినేని కూడా పలుసార్లు ప్రస్తావించారు. తనపై అవినీతి ఆరోపణలు చేయడం వెనుక జనసేనలో చేరకుండా అడ్డుకోవడానికేనా? అని ప్రశ్నించారు. జనసేనలో చేరితే ఇక్కడ పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి. ఏదేమైనా బాలినేని మాత్రం వైసిపిని వీడటం ఖాయమనే స్పష్టత వచ్చింది. జనసేనలో చేరే విషయంపైనే ఇంకా తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.



వివరాలు వెల్లడిస్తున్న సిఐ సోమశేఖర్

గంజాయి ముఠా అరెస్టు

ప్రజాశక్తి-కొండపి

గంజాయిని తరలిస్తున్న ముఠాను అదుపులోకి తీసుకొని శనివారం 13 మందిపై కేసు నమోదు చేసినట్లు కొండపి సీఐ సోమశేఖర్ తెలిపారు. సీఐ తెలిపిన కథనం ప్రకారం.. కనిగిరి నుంచి కొండపి మీదుగా ఒంగోలుకు అక్రమంగా 21 కేజీ గంజాయి, 20 కట్టలు అల్యూమినియం తరలిస్తున్నారని సమాచారం రావడంతో జాళ్లపాలెం రోడ్డులోని వాటర్ ట్యాంకు వద్ద సిబ్బందితో దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. అదే విధంగా కొండపిలో విద్యుత్ తీగలు, ట్రాన్సఫార్మర్లు దొంగిలించిన వారు కూడా వీరేనని పోలీసులు సమావేశంలో తెలియజేశారు. గతంలో జిల్లాలోని పలు ప్రాంతాలలో దొంగతనం చేసిన విద్యుత్ మోటార్స్‌ను కనిగిరిలో అమ్ముకొని జల్సా చేస్తూ, అవి సరిపోక గంజాయి విక్రయాలు చేస్తున్నారు. నిందితులను కందుకూరు కోర్టుకు తరలించారు. ఈ దాడిలో సీలతో పాటు, ఎస్సై క్రిష్ణబాజీబాబు, ఏఎస్సై అంకారావు, హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు, సుధాకర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

తండ్రీ కొడుకుల ఆత్మహత్య

ప్రజాశక్తి -యద్దనపూడి

మండలంలోని పూనూరు గ్రామానికి చెందిన ధూలిపాల వెంకటేశ్వర్లు (87), ఈయన కుమారుడు సుధాకర్ (53) శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డారు. తండ్రి వృధాప్యంతో కుమారుడు అనారోగ్యంతో బాధపడుతూ చూసే దిక్కులేక ఇలా చేసుకున్నారని గ్రామస్తులు భావిస్తున్నారు. తండ్రీ కొడుకులు ఒకేసారి ఆత్మహత్య చేసుకోవడంతో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

తీరంలో నిమజ్జన సందడి

(మొదటిపేజీ తరువాయి)

ఎస్ఐ షరీఫ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. వర్షాలు లేకపోవడంతో ఎక్కడా నీళ్లు లేనందున పాకల సముద్రతీరానికి కొండపి, కందుకూరు, కనిగిరి నియోజకవర్గాల నుంచి లారీలు, ట్రాక్టర్లలో గణేష్ విగ్రహాలను నిమజ్జనం కోసం తరలించారు.

వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి

ప్రజాశక్తి -శింగరాయకొండ



మహంకాళి మృతదేహం

సముద్రంలో చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన శనివారం శింగ రాయకొండ మం డలం పాకలలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. తుని గ్రామానికి చెందిన గంటా మహంకాళి (43) అనే మత్స్యకారుడు వినాయక చవితి సందర్భంగా పాకల పల్లిపాలెంలో బంధువులు ఉండటంతో ఆ గ్రామానికి వచ్చారు. శనివారం అందరితో కలిసి సముద్ర వేటకు వెళ్లాడు. సముద్రంలోనే గుండెపోటు రావడంతో హుటాహుటిన తోటి మత్స్యకారులు సముద్రం నుంచి ఒడ్డుకు తీసుకొస్తున్న సమయంలోనే మృతి చెందాడు. బోట్లోనే మృతి చెందడంతో మత్స్యకారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ బి.మహేంద్ర వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నకిలీల దెబ్బ..!

(మొదటిపేజీ తరువాయి)

అధిక మిర్చి సాగును చేసేది ఈ నియోజకవర్గంలోనే. ప్రతి యేలా 30 నుంచి 35 వేల ఎకరాల్లో ఇక్కడ మిర్చి పంటలు సాగవుతున్నాయి. ఫలితంగా కోట్లలో వ్యాపారం సాగుతుంది. పదేళ్ల నుంచి లైసెన్స్ విధానం అమల్లోకి తెచ్చారు. ఉద్యాన శాఖ నిబంధనలకు అనుగుణంగా షేడ్‌నెట్ నర్స రీలు నిర్వహించాలి. వాస్తవానికి కొన్ని నర్సరీల నిర్వహణ సరిగా లేదని రైతులు ఆరోపిస్తున్నారు. నకిలీ విత్తనాల నారు రైతులకు అంటగడుతు న్నారని చెబుతున్నారు. ఎకరా సాగుకు రూ.1.50 లక్షల పెట్టుబడి పెట్టాక నకిలీలతో తీవ్ర నష్టానికి గురవుతున్నారు. గడిచిన పదేళ్లుగా అనేక మంది రైతులు మోసపోతున్నా అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదు.

రైతులు నష్టపోకుండా చూడాలి

దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి

మిర్చి రైతులు నర్సీలపై ఆధారపడి మిర్చి పంటను సాగు చేస్తున్నారు. ఒక్కో మొక్కను రూ.2 చొప్పున కొనుగోలు చేసి పొలంలో నాటుకుంటు న్నారు. మొక్కలను కాపాడుకునేందుకు ఎకరాకు రూ.1.50 లక్షలు నుంచి రూ.2 లక్షలు వరకు పెట్టుబడి రూపంలో పెడుతున్నారు. తీరా కాపు వచ్చే దశలో చెట్లు పచ్చగా ఏపుగా పెరుగుతున్నాయే తప్ప పూత, పిందె రావడం తో లేదు. దీంతో తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రతి యేటా ఐదు మండలాల పరిధిలో ఈ పరిస్థితి జరుగుతూనే ఉంది. రైతులు నష్టపోకుండా చూడాలి.

చర్యలు తీసుకుంటున్నాం

పల్లకి ఆదిరెడ్డి, ఉద్యాన శాఖాధికారి, యర్రగొండపాలెం

ప్రతి ఒక్క నర్సరీలో ప్రభుత్వ నిబంధనలు అమలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తున్నాం. రైతులు తప్పకుండా అన్ని వివరాలతో కూడిన రసీదులు పొందాలని చెబుతున్నాం. పంటలు పూర్తయ్యే వరకు రసీదులు దగ్గర ఉంచుకోవాలని సూచి స్తున్నాం.

యువకుడు అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి-మార్కాపురం



మృతి చెందిన వీరాచారి

మార్కాపురం పట్టణంలో నెహ్రూ బజారులోని ఓ టింబర్ డిపోలో కార్పెంటర్ అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఈ సంఘటన శనివారం ఉదయం జరిగింది. మృతి చెందిన వ్యక్తి అలూర్తి వీరాచారి (22)గా గుర్తించారు. అతనికి వివాహం కాలేదు. అతని స్వగ్రామం మార్కాపురం మండలంలోని పెద్దయాచవరం. వీరాచారి ఉరి వేసుకుని మృతి చెందినట్లు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న పట్టణ ఎస్ఐ ఎం.సైదుబాబు అక్కడకు చేరుకునే సరికి మృతదేహం కనిపించలేదు. బంధువులు తమ స్వగ్రామైన పెద్దయాచవరం తీసుకెళ్లి అంత్యక్రియలు పూర్తి చేసినట్లు తెలిసింది. ఏమి జరిగిందనే విషయంపై తండ్రి పోతులూరయ్య ద్వారా పోలీసులు సమాచారం సేకరిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి మండలం కొండాయపాలెం గ్రామానికి చెందిన జనమాల ఏసు(18) ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్య సిబ్బంది నిర్ధారించారు. మృతునికి ఇంకా వివాహం కాలేదు, బలవన్మరణానికి కారణాలు తెలియరాలేదు. విషయం తెలు సుకున్న పొలీసులు మృతదేహాన్ని పరిశీలించి మృతుని వివరాలు, ఆత్మహత్యకు కారణాలు అన్వేషిస్తున్నారు. మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

కామ్రేడ్ సీతారాం ఏచూరికి ఘన నివాళి



ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - చీరాల

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతికి యుటిఎఫ్ నాయకులు శనివారం ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక ఎన్ఆర్ అండ్ పీఎం ఉన్న పాఠశాల ప్రాంగణంలో ఏచూరి చిత్రపటానికి పూల దండలు వేసి నివాళులు అర్పించారు. యుటిఎఫ్ నాయకులు కొమ్మూరి వీరాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సీతారాం ఏచూరి అభ్యుదయ భావాలు, పట్టుదల కలిగిన వారని అన్నారు. బడుగు, బలహీన వర్గాల ఉన్నతికి, రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేశారని అన్నారు. అంకిత భావంతో పని చేస్తూ సిపిఎంకు తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు సిద్ధం పాపారావు, ఉపాధ్యాయులు బండి బిక్షాలు బాబు, కోశాధికారి మచ్చ వెంకటేశ్వరరెడ్డి, జిల్లా కార్యదర్శులు ఎంవిబి సుబ్రహ్మణ్యం, మద్దాల సురేష్, కెవిఎస్ఎన్ కోటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిలర్ పి సురేష్, కుర్ర శ్రీనివాసరావు, వెలుగొండరెడ్డి, ఆదినారాయణ, సునీల్, రాజభూషణ్, సుబ్బారావు, రాజేష్, తాతా సుబ్బారావు, వీరప్రసాద్, పింజల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు మీర్జాన్ అంకమ్మ, రాజేష్, సూరిబాబు, గలబా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మేదరమెట్ల : కొరిసపాడు మండలంలోని ప్రాసంగుల పాడులో సిపిఎం అఖిలభారత కార్యదర్శి, ఉత్తమ పార్లమెంటేరియన్ సీతారాం ఏచూరికి ఘనంగా నివాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ పార్టీకి, భారతదేశానికి ఏచూరి చేసిన సేవలను గురించి కొనియాడారు. ప్రజాస్వామ్య ప్రత్యామ్నాయ రజకీయాలకు ఆయన చేసిన సేవలు దేశరాజకీయాల్లో కీలకం అన్నారు. కార్యక్రమంలో సిపిఎం శాఖా కార్యదర్శి సేవా కోటేశ్వరరావు, కంచర్ల సుధాకర్, కంచర్ల సురేష్ బాబు, నందికోలు రాజారావు, నందికోలు సుందరం, బంగారమ్మ, ఉబ్బ కోటేశ్వరరావు, అంకయ్య, సుందరరావు పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

ప్రజాశక్తి - చీరాల

యుటిఎఫ్ 50ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా స్థాయిలో ఉపాధ్యాయులకు ఆటలు పోటీలు నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జడ వినయ్ కుమార్ అన్నారు. స్థానిక ఎన్ఆర్ అండ్ పిఎం ఉన్నత పాఠశాల ఆవరణలో దాచూరి రామిరెడ్డి క్రీడా మైదానంలో పోటీలు శనివారం ప్రారంభించారు. ఇండోర్ గేమ్స్ పూర్తయిన నేపథ్యంలో అవుట్ డోర్ గేమ్స్ ప్రారంభించినట్లు తెలిపారు. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో యుటిఎఫ్ ముందున్నదని అన్నారు. విద్యా వ్యవస్థ బాగోగులకు ఎప్పుడు దిశా నిర్దేశం చేస్తుందని అన్నారు. గడిచిన 50ఏళ్ల కాలం అద్భుతంగా పనిచేసి రాష్ట్రంలోనే పెద్ద సంఘంగా ఏర్పడిందని అన్నారు. భవిష్యత్తులో మరో 50ఏళ్ళు ఇదే విధంగా సంఘాన్ని ముందుకు తీసుకెళ్లడంలో కార్యకర్తలందరూ అంకితభావంతో పనిచేయాలని అన్నారు. దిగువ కేడర్ పనిచేసి విద్యా వ్యవస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. వాలీబాల్, క్రికెట్, 100, 200 మీటర్ల పరుగు పందెం, జావలిన్ త్రో, షాట్ పుట్ పోటీలు నిర్వహించారు. గెలిచిన విజేతలను రాష్ట్ర స్థాయిలో అక్టోబర్ 4 నుండి 6 వరకు జరిగే పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు సిద్ధం పాపారావు, సీనియర్ నాయకులు కొమ్మూరి వీరాంజనేయులు, ఉపాధ్యాయులు బండి బిక్షాలు బాబు, కోశాధికారి మచ్చ వెంకటేశ్వరరెడ్డి, జిల్లా కార్యదర్శులు ఎంవిబి సుబ్రహ్మణ్యం, మద్దాల సురేష్, కెవిఎస్ఎన్ కోటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిలర్ పి సురేష్, కుర్ర శ్రీనివాసరావు, వెలుగొండరెడ్డి, ఆదినారాయణ, సునీల్, రాజభూషణ్, సుబ్బారావు, రాజేష్, తాతా సుబ్బారావు, వీరప్రసాద్, పింజల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు మీర్జాన్, అంకమ్మ, రాజేష్, సూరిబాబు, గలబా శ్రీనివాసరావు పాల్గొన్నారు.



క్రీడలు ప్రారంభిస్తున్న యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జడ వినయ్ కుమార్

అన్నదాతలు అధైర్యపడొద్దు

- సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- రైతులకు ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు భరోసా

ప్రజాశక్తి - కారంచేడు

కొమ్మమూరు కాలువ ఆయకట్టు రైతులు అధైర్య పడవద్దని, పంటలకు సాగునీరు అందించేలా చర్యలు చేపడుతున్నామని శాసన సభ్యులు ఏలూరి సాంబశివ రావు పేర్కొన్నారు. కొమ్మమూరు కాలువ ఆయకట్టు రైతులు సాగునీరు రావడంలేదని, పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని, అధికారులతో మాట్లాడి సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏలూరి బరోసా ఇచ్చారు. ప్రతి ఎకరాకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిఈ, ఎఈలతో మాట్లాడారు. వరదల కారణంగా బాపట్ల సబ్ డివిజన్ పరిధిలోని కొమ్మమూరు కాలవపై 17చోట్ల పడిన గండ్లను యుద్ద ప్రాతిపదికన పూడ్చివేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. గత ఐదేళ్లలో కాలవలు మరమత్తులకు నోచుకోక పోవడం వల్లనే వరదల కారణంగా కాలువకు గండ్లు పడ్డాయని ఆరోపించారు. గతంలో వరదల కారణంగా వేలాది ఎకరాల్లో పంట నష్టపోయిన రైతులు ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో యుద్ద ప్రాతిపదికన కాలువలకు మరమత్తులు చేపడుతున్నట్లు వివరించారు. చివర భూములకు నీరు అందించాలనే లక్ష్యంతో 1500 క్యూసెక్కుల నీరు కాలువలకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. రైతుల అవసరాలకు అనుగుణంగా నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. రైతులకు సకాలంలో సాగునీరు, ఎరువులు, అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రైతు ఆనందంగా ఉండటమే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. చివరి భూములకు సాగునీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.



నీటితో కళకళలాడుతున్న కొమ్మమూరు కాలువ

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని ఉత్తర, దక్షిణ విద్యుత్ ఉప కేంద్రాల్లో పరికరాల నిర్వహణ నిమిత్తం ఉదయం 8నుండి 10వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఎఈ శివ ప్రసాద్ తెలిపారు. నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సబ్‌స్టేషన్ సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ లైన్, సబ్‌స్టేషన్ల నిర్వహణ నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు వినియోగదారులు సహకరించాలని కోరారు.



ప్రయోగాలను పరిశీలిస్తున్న సిఈఓ రామకృష్ణ

సృజనాత్మకత పెంచడానికే హాబీ ల్యాబ్

ప్రజాశక్తి - చీరాల

విద్యార్థుల్లో సాంకేతికత, పరిజ్ఞానంపై పూర్తి స్థాయిలో అవగాహనా కల్పించడంతో పాటుగా సృజనాత్మకత, ఉత్సాహన్ని పెంచేందుకు అనువుగా కళాశాల్లో హాబీ ల్యాబ్ ఏర్పాటు చేశామని యలమంచలి విద్యా సంస్థల సిఈఓ రామకృష్ణ, విఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ ఇంజినీరింగ్ కళాశాల అకాడమిక్ డైరెక్టర్, ప్రిన్సిపాల్ పి రవి కుమార్ అన్నారు. ఇంజనీర్స్ డే సందర్భంగా కళాశాల విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాని పెంచుకునేందుకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఎక్స్ లెన్స్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్స్ లెన్స్ సెంటర్‌ను యలమంచలి విద్యా సంస్థల సిఈ రామకృష్ణ ప్రారంభించారు. విద్యార్థి దశలోనే వినూత్న ఆలోచనలతో ప్రతి విద్యార్థి ఒక ఆవిష్కరణ కర్తగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతోనే ఎక్స్ లెన్స్ సెంటర్ ద్వారా విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన పరికరాలను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. దీంతో విద్యార్థులు స్వయంగా టెక్నాలజీ సహాయంతో నూతన ఆవిష్కరణలు రూపొందించే వాతావరణాన్ని కల్పించినట్లే అన్నారు. ఈ అవకాశాని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు పోత్సహక బహుమతులు అందజేశారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న శర్మ కాలేజ్ విద్యార్థులు

వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పెసర్లలంక దళితవాడలో ఒంగోలు సిఎస్ఆర్ శర్మ కాలేజ్ 1987 - 1990 సైన్స్ విద్యార్థులు 212కుటుంబాలకు వరద సహాయంగా రెండు దుప్పట్లు, ఒక టవల్, పండ్లు, బిస్కెట్లు శనివారం పంపిణీ చేశారు. గ్రామ సర్పంచి వేములపల్లి వెంకటేశ్వరరావు చేతుల మీదగా అందజేశారు. ఒంగోలు డిఇఓ కార్యాలయం ఎఎస్ఓ కృష్ణకుమార్ అతని మిత్రబృందం పాల్గొన్నారు. కార్యక్రమంను పెసర్లలంక హైస్కూల్ నందు ఆంగ్ల ఉపాధ్యాయులు వి వెంకటేశ్వరరావు సమన్వయం చేశారు.



కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న సాలెం రాజ్

కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - అమర్తలూరు

మండలంలోని మోల్పూరు గ్రామానికి చెందిన గాదెపోవు నాగేంద్ర కుమారుడు విక్రమ్ అనారోగ్యంతో మృతి చెందాడు. మృత సమాచారం తెలుసుకుందాం గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి సాలెం రాజు వ్యక్తిగత సహాయంగా మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరంతరం నియోజకవర్గంలో అనేక సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెరవలి మస్తాన్, పులివర్తి ఏసోబు, కూచిపూడి చంటి, రాఘవులు, ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.



రోటరీ ఆధ్వర్యంలో దాతకు సన్మానం చేస్తున్న దృశ్యం

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన న్యాయవాది వజ్రాల అంజిరెడ్డి మనవరాలు సాయిసహస్ర (పెద్దిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సుభాషిణి కుమార్తె) 16వ పుట్టినరోజు సందర్భంగా సింగరకొండలోని శ్రీరామ వృద్ధుల ఆశ్రమంలో, చైతన్య బధిరుల పాఠశాలలో శనివారం అన్నదానం చేశారు. సందర్భంగా వృద్ధాశ్రమంలో జరిగిన సభలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ సాయిసాహస్రకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ యు దేవపాలన మాట్లాడుతూ ప్రతి ఏటా అంజిరెడ్డి తన మనుమరాలి పుట్టినరోజుకు సేవా కార్యక్రమం చేస్తున్నందుకు అభినందించారు. అనంతరం వజ్రాల అంజిరెడ్డి, రావూరి రంగయ్యను రోటరీ ప్రతినిధులు శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో కొల్లా భువనేశ్వరి, కార్యదర్శి చుండూరి మురళీసుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, పూర్వ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు, బాచిన పూర్ణ చంద్రరావు, కాకర్ల వెంకటేశ్వర్లు, కూకట్ల సుబ్బారావు, గుంజి హనుమంతరావు, అంజాద్బాషా పాల్గొన్నారు.

కలుషిత ఆహారం తిని..

20 మందికి అస్వస్థత

దొడ్డవరంలో ఘటన

ప్రజాశక్తి-మద్దిపాడు

ఫుడ్‌పాయిజన్ కావడంతో 20 మంది స్వల్ప అస్వస్థతకు గురైన ఘటన మద్దిపాడు మండల పరిధిలోని దొడ్డవరంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ నెల 12న రాత్రి గ్రామంలోని ఉత్తర బజారులో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం ఊరేగింపు సందర్భంగా ఒంగోలులో గల ఓ హోటల్‌లో ప్రసాదాలు కోసం టమాటా రైస్, పెరుగన్నం తయారు చేయించి తీసుకొచ్చారు. అవి తిన్న పలువురు ఈ నెల 13న వాంతులు, విరోచనాలతో ఇబ్బందులు పడ్డారు. దాదాపు 40 మంది వరకు అస్వస్థత గురికాగా వారిలో 20 మంది వెంటనే కోలుకున్నారు. మిగిలిన వాళ్లు స్థానిక ఆర్ఎంపీల వద్ద చికిత్స తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు గ్రామాన్ని సందర్శించి.. రోగులకు వైద్య సేవలు అందించారు. ప్రస్తుతం అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఎలాంటి ప్రమాదం లేదని డాక్టర్ ఆనంద్ మోహన్ తెలిపారు. ఒంగోలు నుంచి తీసుకొచ్చిన ఫుడ్ లేటుగా తీసుకోవడం ద్వారా ఫుడ్ పాయిజన్ అయ్యి ఉంటుందని రోగులు చెబుతున్నారు. రోగులకు వైద్య సేవలు అందించిన వారిలో హెల్త్ సూపర్వైజర్ బాలకోటయ్య, ఏఎన్ఎం, నర్సులు ఉన్నారు.



చికిత్స పొందుతున్న ఓ బాధితుడు

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రల చిత్రపటాలకు యర్రగొండపాలెం ఎస్ఈబి సిఐ పి నాగేశ్వరరావు ఆధ్వర్యం లో శనివారం పట్టణంలోని ఎస్ఈబి కార్యాలయంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఈబి సిఐ పి నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో తమ విధులు ఏమిటో అర్థం కాక ఇబ్బందులు పడే అధికారులు, సిబ్బందికి నూతన ప్రభుత్వం పాత విధానాన్ని అమలు చేస్తూ నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామమన్నారు. దీంతో అధికారులు, సిబ్బంది ఎక్సైజ్‌కు సంబంధించిన విధులను సమర్థవంతంగా నిర్వహించే వీలు కలుగుతుందని చెప్పారు. మంచి నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎక్సైజ్ సిఐ

మార్కాపురం రూరల్: ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖను ఏకీకరణ చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆ శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు కతజ్ఞతలు తెలుపుతూ శనివారం స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో వారి ఫ్లెక్సీలకు సిబ్బంది పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సై గోపాలకష్ణ సిబ్బంది పాల్గొన్నారు.



మార్కాపురంలో పాలాభిషేకం చేస్తున్న ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది

ఏచూరి మృతి దేశానికే తీరని లోటు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి భారతదేశానికే తీరనిదని సిపిఎం జిల్లా నాయకులు డికెఎం రఫీ అన్నారు. శనివారం యర్రగొండ పాలెం పట్టణంలోని సిపిఎం కార్యాలయ ఆవరణలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డికెఎం రఫీ మాట్లాడుతూ ఫాసిస్టు మతతత్వ శక్తులు పెచ్చురిల్లుతున్న కాలంలో వామపక్షానికి, దేశానికి దిక్సూచిగా నిలిచిన సీతారాం ఏచూరిని భారతదేశం కోల్పోడం బాధాకరమన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు టంగుటూరి సత్యనారాయణ, షేక్ చిన్నవలి, భూమని వెంకటేశం, బంగారయ్య, శ్రీను నాయక్, శ్రీనాథ్ పాల్గొన్నారు.



ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

త్రిపురాంతకం: దేహాన్ని సైతం దేశం కోసం అప్పగించిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు రఘురాం అన్నారు. త్రిపురాంతకం మండలంలోని సిఐటియు, యుటిఎఫ్ మండల కార్యాలయం నందు శనివారం సీతారాం ఏచూరికి నివాళి కార్యక్రమం సంతాప సభ సిపియం శాఖ కార్యదర్శి రాజారామయ్య అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై పిచ్చయ్య, వై లాబాను, ఆర్ నాగమల్లేశ్వరి, దమ్ము చెన్నకేశవులు, మెడికల్ అండ్ హెల్త్ నాయకులు వి గాలిరెడ్డి పాల్గొన్నారు.



త్రిపురాంతకంలో మాట్లాడుతున్న రఘురాం

కక్షిదారులకు 'లోక్‌అదాలత్' వరం

ప్రజాశక్తి-మార్కాపురం

లోక్‌అదాలత్ కార్యక్రమం కక్షిదారులకు ఓ వరమని మార్కాపురంలోని ఆరవ అదనపు జిల్లా జడ్జి ఎం.సుభవాణి, సీనియర్ జడ్జి బి.దేంద్రరెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.కిశోర్‌కుమార్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.బాలాజీ పేర్కొన్నారు. స్థానిక కోర్టు ఆవరణలో శనివారం మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. కక్షిదారులు రాజీ కుదుర్చుకుంటే కోర్టులో కేసులు తగ్గుముఖం పట్టడమే కాకుండా మీ సమయం, డబ్బు ఆదా అవుతుందని తెలియజేశారు. సమాజంలో అందరూ ఐకమత్యంతో జీవనం సాగించాలన్నారు. ఈ సందర్భంగా అన్ని బెంచ్‌ల ద్వారా నిర్వహించిన మెగా లోక్‌అదాలత్‌లో మోటార్ యాక్సిడెంట్ కేసులు 9, సివిల్ కేసులు 42, వివాహ సంబంధిత కేసులు 1, మనోవర్తి కేసులు 6, గృహ హింస కేసులు 8, క్రిమినల్ కేసులు 124, చెక్‌బౌన్స్ కేసులు 20, బిఎఎంసి పిఎల్‌సిఎస్ కేసులు 12, పెట్టీ కేసులు 290 కలిసి మొత్తంగా 512 కేసులు రాజీ మార్గంలో పరిష్కారమయ్యాయి. కార్యక్రమంలో న్యాయవాద సంఘం అధ్యక్షులు బి.కాశయ్య, బేగం కరిమున్నీషా, కడియం రామయ్య, ఎ.ఝాన్సీరాణి, అశోక్‌నాయక్, వెలుగొండయ్యలతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి దేవేందర్‌రెడ్డి

15,16 తేదీల్లో జిల్లాస్థాయి ఆటల పోటీలు

యుటిఎఫ్ జిల్లా కమిటీ వెల్లడి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను పురస్కరించుకొని ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఈనెల 15, 16 తేదీలలో ఒంగోలు డిఆర్ఆర్ మున్సిపల్ హైస్కూలు, మినీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఓవి వీరారెడ్డి, డి. వీరాంజనేయులు తెలిపారు. యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు డిసెంబర్ 14, 15, 16, 17 తేదీలలో కాకినాడలో జరిగే సందర్భంగా ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు క్రీడాపోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే ఈ పోటీలు మండల స్థాయిలో సెప్టెంబర్ 1 నుండి 12వ తేదీ వరకు 30 మండలాలలో వివిధ క్రీడలను నిర్వహించుకొని జిల్లా స్థాయి పోటీలకు సన్నద్ధమయ్యామన్నారు. జిల్లా స్థాయి క్రీడలు ఈనెల 15,16 తేదీల్లో ఒంగోలు డిఆర్ ఆర్ ఎం మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, మినీ స్టేడియంలో జరుగుతాయన్నారు. 12 క్రీడాంశాలలో 32 మండలాల నుండి దాదాపు 600 మందికి పైగా ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొంటున్నారన్నారు.

మురారిపల్లిలో ట్యాంకర్‌లో

మందు కలిపినట్లు నిర్ధారించే సాక్ష్యాల్లేవు..

ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని మురారిపల్లిలో ట్యాంకర్ నందు మందు కలిపినట్లు నిర్ధారించటానికి ఎలాంటి ప్రత్యక్ష సాక్షులు లేరని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మురారిపల్లి గ్రామంలో 18 నీటి వనరులు ఉన్నాయన్నారు. అందులో భూగర్భ జలాలు అడుగంటి 18 పనిచేయడం లేదన్నారు. ఎనిమిది డీప్ బోర్లకు గాను మూడు డీప్‌బోర్లు మాత్రమే పనిచేస్తున్నాయన్నారు. ఆ గ్రామంలో మొత్తం 1595 జనాభా ఉన్నట్లు తెలిపారు. ఒక్కో ఇంటికి 40 లీటర్లు చొప్పున 63,800 లీటర్ల నీరు అవసరమన్నారు. అయితే ప్రస్తుతం ఐదు వేల లీటర్ల నీరు లభిస్తుండడంతో 58,800 లీటర్ల నీరు అవసరమైందన్నారు. అందుకోసం 15 ట్రిప్పుల నీటిని ట్యాంకర్ల ద్వారా తోలేందుకు అనుమతి ఇచ్చామన్నారు. మురారిపల్లి గ్రామంలో సెప్టెంబర్ నెలకు తాగునీటి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయడానికి అనుమతి కోసం ఉన్నతాధికారులకు పంపించామన్నారు. ఇటీవల వర్షాలు కురవడం వల్ల మురారిపల్లి గ్రామంలో బోర్‌వెల్స్ మరమ్మతులు చేయించాలని, భూగర్భ జలాలు పెరిగినచో నీటి ట్యాంకర్ల సరఫరా నిలిపివేయాలని గ్రామ పంచాయితీ కార్యదర్శి రామారావు నాయక్‌కు ఆదేశించినట్లు తెలిపారు. మురారిపల్లి గ్రామంలో ఆగష్టులో నీటి సరఫరా చేస్తున్న కైపు వెంకటరెడ్డి నాలుగు ట్రిప్పులు, మేడగం రామిరెడ్డికి నాలుగు ట్రిప్పులు, బాశం లక్ష్మిరెడ్డి నాలుగు ట్రిప్పులు, బాశం రమణారెడ్డి నాలుగు ట్రిప్పులు చొప్పున ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసినట్లు చెప్పారు. అదే గ్రామానికి చెందిన పోతిరెడ్డి రమణారెడ్డి అనే వ్యక్తి సొంత ట్యాంకర్ల ద్వారా ప్రైవేటుగా 15 రోజులుగా రెండు ట్రిప్పులు నీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అయితే డిపార్ట్‌మెంట్ ద్వారా అతనికి ట్యాంకర్లు తోలడానికి ఎటువంటి అనుమతి ఇవ్వలేదన్నారు. అతని ట్యాంకరు మీద గల ఫ్లెక్సీని ఈ నెల 12వ తేదిన ఇంటి దగ్గర్లో నిలిపి ఉన్నప్పుడు చించినట్లు తెలిసింది. ట్యాంకర్ నందు మందు కలిపినట్లు నిర్ధారించుటకు ఎలాంటి ప్రత్యక్ష సాక్షులు లేరు. ఇదంతా ఆ గ్రామంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ అనిల్ కుమార్ ద్వారా విచారించి నిర్ధారించినట్లు చెప్పారు. ప్రస్తుతం గ్రామంలో ఎటువంటి సమస్య లేదని తెలిపారు.

సిపిఐ నేత పివిఆర్ చౌదరి హఠాన్మరణం

నివాళులర్పించిన ఎమ్మెల్యే దామచర్ల, వామపక్ష నేతలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్, ఒంగోలు సబర్బన్

సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి (56) హఠాన్మరణం చెందారు. పివిఆర్ చౌదరి తన స్వగ్రామం పొందూరు నుండి ఒంగోలుకి ఆర్టీసి బస్సులో వస్తుండగా మార్గమధ్యలో గుండెపోటు వచ్చి మరణించారు. దీంతో పొందూరులో విషాద చాయలు అల్లుకున్నాయి. జిల్లాలోని పొందూరు గ్రామంలో చిట్టినేని కోటయ్య, సీతారామలకు పివిఆర్ చౌదరి జన్మించారు. చౌదరి కార్మిక సంఘంలో పని చేస్తూనే సిపిఐ జిల్లా సమితిలో సభ్యుడిగా కొనసాగారు. ఆ తర్వాత కాలంలో చౌదరి సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శిగా కూడా పనిచేశారు. చౌదరి పార్టీ కోసం పని చేస్తూ కొంతమేర తన ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించటంతో 2018లో బైపాస్ సర్జరీ చేశారు. ఆ తర్వాత కరోనా సోకింది. చౌదరికి భార్యతో పాటుగా ఇద్దరు కుమార్తెలు. పెద్దకుమార్తెకు వివాహం చేయగా, రెండవ కుమార్తెకు ఈనెల 11వ తేదీన నిశ్చితార్థం జరిగింది. పివిఆర్‌చౌదరి మతి చెందటంతో ఆయన భౌతిక కాయాన్ని సందర్శనార్థం మల్లయ్య లింగం భవన్ సిపిఐ కార్యాలయం వద్ద ఉంచారు.



పివిఆర్ చౌదరి భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు, ఇన్‌సెట్లో పివిఆర్ చౌదరి (ఫైల్)

ఘన నివాళి

పివిఆర్ చౌదరి భౌతిక కాయానికి సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, రాష్ట్ర నాయకులు జాలా అంజయ్య, సిద్దయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాబు, జివి.కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు నివాళులర్పించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, నాయకులు దామా శ్రీనివాసులు, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యం.అయ్యపరెడ్డి, సిఐటియు నగర అధ్యక్షులు రాంబాబు, తంబి శ్రీనివాసులు, కల్పన, పాపని సుబ్బారావు పూలమాలలు వేసి.. నివాళులు అర్పించారు.

ప్రజానాయకుడిని కోల్పోవడం బాధాకరం

చివరివరకు కమ్యూనిస్టుగా జీవించిన ప్రజానాయకుడు పివిఆర్ చౌదరి మరణం బాధాకరమని సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్ అన్నారు. సిపిఐ కార్యాలయంలోని ఆయన భౌతికకాయానికి సిపిఎం నగర కమిటీ నాయకులు నివాళులర్పించారు. నివాళు లర్పించిన వారిలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు, దామా శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు, నగర నాయకులు ఏవి పుల్లారావు, ఎస్‌డి హుస్సేన్, టి మహేష్, కె బాల చంద్రం ఉన్నారు.

నివాళులర్పించిన పలువురు నేతలు

పివిఆర్ చౌదరి భౌతిక కాయానికి పలువురు నివాళులర్పించారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పూలమాల వేసి నివాళి అర్పించారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రకాశం జిల్లా ఇన్చార్జి గుజ్జుల ఈశ్వరయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు తదితరులు నివాళులర్పించారు. అనంతరం చౌదరి స్వగ్రామమైన పొందూరులో అంత్యక్రియలు నిర్వహించారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

అక్రమ విద్యుత్తు వాడి వదిలి వేయడంతో యువకుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన చెరుకుపల్లిలో శనివారం జరిగింది. స్థానిక ఉన్నత పాఠశాల సమీపంలోని కస్తూరివారిపేటలో నివాసముండే యేన్నూరి బాజీ, పార్వతి దంపతుల కుమారుడు యేన్నూరు సాయి వెంకట మణికంఠ సమీపంలోని స్మశాన వాటికలోని డంపింగ్ యార్డునందు చెత్త పడేయడానికి వెళ్లాడు. వెళ్లిన ద్విచక్ర వాహనానికి విద్యుత్ తీగలు తగిలి షాకుతో అక్కడికక్కడే మృతి చెందాడు. రెండేళ్ల క్రితం స్మశాన వాటికను అభివృద్ధి చేయడానికి అక్రమంగా విద్యుత్ కలెక్షన్ లాగారు. దానిని ఆ తర్వాత పట్టించుకో లేదు. విద్యుత్ వైరు తక్కువ ఎత్తులోనే ఉంది. విద్యుత్ తీగలు ప్రమాదభరితంగా ఉన్నాయని గతంలో చాలాసార్లు పంచాయతీ, విద్యుత్ అధికారులకు చెప్పినప్పటికీ పట్టించుకోలేదని స్థానికులు తెలిపారు. తన కుమారుని మృతికి విద్యుత్, పంచాయతీ, స్మశాన అభివృద్ధి కమిటీ వారే కారణమని మృతుని తండ్రి యేన్నూరి బాజీ పోలీసులకు పిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు.



ప్రమాదంలో దెబ్బతిన్న లారీ

జాగర్లమూడివారిపాలెం ఫ్లై ఓవర్‌పై ప్రమాదం

ప్రజాశక్తి - పంగులూరు

ఎదురుగా వెళుతున్న లారీ వేగం తగ్గిపోగా వెనుక వేగంగా వస్తున్న మరో లారీ ఢీకొన్న ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. శనివారం వేకువ జాము ఐదు గంటల సమయంలో మండలంలోని జాగర్లమూడి వారిపాలెం గ్రామంలో జాతీయ రహదారి ఫ్లైఓవర్‌పై ప్రమాదం జరిగింది. కర్ణాటక నుండి ఒరిస్సాకు టమాటో లోడుతో వెళుతున్న ఎపి 16 టీఎస్ 1669 నంబర్ గల లారీ ఫ్లైఓవర్ మీదకు వచ్చే సమయంలో ముందుగా ఒక లారీ వెళ్తుంది. ఫ్లై ఓవర్‌పైకి వచ్చేసరికి ముందు వెళ్తున్న లారీ వేగం తగ్గిపోవడంతో వెనకనే వేగంగా వస్తున్న టమోటో లోడు లారీ ఢీకొంది. ప్రమాదంలో టమోటా లోడు లారీ ముందు భాగం నుజ్జు నుజ్జు అయ్యింది. ఈ లారీని నడుపుతున్న హరీష్ లారీలో ఇరుక్కుపోయాడు. అతనికి రక్త గాయాలు అయ్యాయి. వెంటనే హైవే అంబులెన్స్ సిబ్బంది లారీలో ఇరుక్కుపోయిన హరీష్‌ను క్రేన్ సహాయంతో తీసి అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ శ్రీహర్ష

చిన్నారులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని తనుబొద్దివారిపాలెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీహర్ష చిన్న పిల్లలుకు శనివారం ఆరోగ్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోజనానికి ముందు, తరువాత చేతులు కడుగుకోవాలని చెప్పారు. పిల్లలుకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని అంగన్‌వాడీ సిబ్బందికి చూచించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుజాత, అంగన్‌వాడీ కార్యకర్తలు అనురాధ, సుభాషిణి, ఎఎన్ఎం జ్యోతి, ఆషా వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌లో సత్వర పరిష్కారం



లోక్ అదాలత్‌లో రేపల్లె న్యాయమూర్తి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - రేపల్లె

లోక్ అదాలత్‌లో సత్వర పరిష్కారం లభిస్తుందని, లోక్ అదాలత్‌లో ఇచ్చే తీర్పే అంతిమ తీర్పని న్యాయమూర్తి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. 61 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. వీటిలో మూడు సివిల్, 54 క్రిమినల్ కేసులు, నాలుగు ఫ్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించి రూ.18లక్షలు కక్షిదారులకు క్లైములు కింద పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో న్యాయమూర్తి పి వివేకవర్ధన్, న్యాయవాదులు డిఎస్ హరికుమార్, కృష్ణారాం, అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు.

పర్చూరు : స్థానిక కోర్టు భవనముల ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ శనివారం నిర్వహించారు. 59 కేసులు పరిష్కరించినట్లు సీనియర్ సివిల్ జడ్జి కె ప్రశాంతి తెలిపారు. లోక్ అదాలత్‌లో 17 సివిల్, 42 క్రిమినల్ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించినట్లు పేర్కొన్నారు. కేసుల పరిష్కారం ద్వారా రూ.28,37,499 నగదు రికవరీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో న్యాయమూర్తి పి శాంతి, న్యాయవాదులు రావి రమేష్ బాబు, పి జాన్ బాబు, కట్టా సాల్మన్, కె ధనలక్ష్మి పాల్గొన్నారు.

చీరాల : లోక్ అదాలత్లో ఇచ్చిన తీర్పులే అంతిమ తీర్పులని న్యాయమూర్తి ఎం సుధ పేర్కొన్నారు. ఉన్నత న్యాయ స్థానాల ఆదేశాల మేరకు స్థానిక కోర్టు భవన సముదాయం ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు కోర్టుల్లో దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులను ఇరు పక్షాలకు చెందిన కక్షిదారులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకుంటే సమయంతో పాటు డబ్బు ఆదా అవుతుందని చెప్పారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌కె రెహానా మాట్లాడుతూ 90కేసులు పరిష్కరించినట్లు తెలిపారు.



పర్చూరు లోక్‌అదాలత్‌లో జడ్జి కె ప్రశాంతి



చీరాలలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ఎం సుధ

మోక్షగుండంకు ఘన నివాళి

ప్రజాశక్తి - అద్దంకి

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఇంజనీరు ప్రకాశం జిల్లా వాసికావడం ప్రకాశం జిల్లా వాసులకు ఎంతో గర్వకారణమని విశ్రాంత ఉపాధ్యాయులు నిమ్మరాజు నాగేశ్వరరావు పేర్కొన్నారు. విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య పూర్వాశ్రమం ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం మోక్షగుండం గ్రామం. ఆయన తల్లి, దండ్రులు జీవన భృతి కొరకు కర్ణాటక రాష్ట్రానికి వెళ్లారు. శ్రీనివాసశాస్త్రి, వెంకమ్మ దంపతులకు వర పుత్రుడిగా 1861 సెప్టెంబర్ 15న మైసూర్ రాజ్యంలోని కోలార్ జిల్లా చిక్ బల్లాపూర్ తాలూకా ముద్దనహాల్లో జన్మించారు. పువ్వు పుట్టగనే పరిమళ్ళించునట్లుగా బెంగళూరు సెంట్రల్ కాలేజీలో బిఎలో ప్రధమ శ్రేణిలో ఉత్తీర్ణులైనాడు. మైసూర్ ప్రభుత్వ సహాయంతో పూణే సైన్స్ ఇంజనీరింగ్ కాలేజీలో చేరాడు. 1883లో ఎల్ఇసిఈ, ఎఫ్‌సిఈ పరీక్షల్లో ప్రధమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. పూనా నీటిపారుదల శాఖలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా ఉద్యోగంలో చేరి తన ప్రతిభతో పూనా నగర్ నీటి పథకాన్ని రూపొందించారు. ఆటోమేటిక్ క్లూయిస్ గేట్లు తయారు చేసి ప్రపంచ ప్రఖ్యాతి గాంచారు. యూరప్ అంతా పర్యటన చేసి అనేక పరిశోధనలు చేశాడు. మైసూర్ నిజాం ప్రభుత్వంలో దివానుగా పనిచేశాడు. మైసూర్ విశ్వవిద్యాలయం స్థాపనకు కృషి చేశాడు. భారత ప్రభుత్వం అతని ప్రతిభకు మెచ్చి 1955లో భారతరత్న బిరుదునిచ్చి గౌరవించారు. మైసూర్ సమీపంలో కృష్ణ సాగర్ డ్యాంను 50 చదరపు మైళ్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసి ఖ్యాతి పొందాడు. మూసీ నది వరదలను అరికట్టడానికి ఎంతో కృషి చేశాడు. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ రిజర్వాయర్ల నిర్మాణానికి కృషి చేశాడు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్ ఏర్పాటుకు ఎంతో కృషి చేశాడు. దాని వలన ఎంతో మందికి ఆర్థిక లావాదేవీలకు ఉపయుక్తమైనది. ఆయన వ్యక్తిగత సామర్థ్యాలు, సాంకేతిక నైపుణ్యాలు, భావితరాలకు ఆదర్శం. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఉపాధ్యాయులకు దిక్సూచి, విద్యార్థులకు స్ఫూర్తి, తల్లి, దండ్రులకు ఆసక్తి. ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆచరిస్తే భావితరాలకు, సమాజాభివృద్ధికి ఎంతో ఉపయోగం. 1962 ఏప్రియల్ 12న ఆయన నింగికేగారు. మోక్షగుండంలో ఆయన విగ్రహాన్ని పాతకోటి నారాయణరెడ్డి ఏర్పాటు చేశారు. ఇప్పటికీ ఆయన సమీప బంధువులు మోక్షగుండం గ్రామంలో నివాసం ఉంటున్నారని, ఆయన జన్మదినాన్ని ఇంజనీర్స్ డే గా జరుపుకోవడం సంతోషకరమైన విషయమని తెలిపారు.

అవగాహనతోనే ఎయిడ్స్ నియంత్రణ

ప్రజాశక్తి - అద్దంకి



అవగాహన కల్పిస్తున్న ఐసిటిసి కౌన్సిలర్ జి రమేష్

కండోమ్ వాడటంతోపాటు సురక్షితమైన లైంగిక అలవాట్లపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఐసిటిసి కౌన్సిలర్ జి రమేష్ పేర్కొన్నారు. హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణ జిల్లా సంస్థ, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ ప్రాజెక్టర్ బివి సాగర్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండులో ప్రయాణకులకు 'మీకు తెలుసా' ఐఇసి అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రయాణికులకు కండోమ్ వినియోగం, సురక్షిత లైంగిక అలవాట్లపై అవగాహన కల్పించారు. ఐసిటిసి కౌన్సిలర్ రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 4లక్షలకుపైగా హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితులు ఉన్నారని అన్నారు. ఇది చాలా బాధాకరమైన విషయమని అన్నారు. కండోమ్ వినియోగం గురించి తెలియక పోవడం, విచ్చల విడి శృంగారానికి పాల్పడటం వలన అనేక మంది హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధికి గురవుతున్నారని అన్నారు. దీన్ని నియంత్రించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. అందుకోసమే ప్రభుత్వం ఎనిమిది వారాల పాటు 'మీకు తెలుసా' అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హెల్ప్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ మాట్లాడుతూ అపరిశుభ్రత సూదులు వాడటం, సరైన పరీక్షలు నిర్వహించ కుండా హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితుల రక్తం మరొకరికి మార్పిడి చేసినప్పుడు, బార్బర్ షాపుల్లో అపరిశుభ్రత బ్లేడులు ఉపయోగించినప్పుడు, అసురక్షిత లైంగిక అలవాట్ల ద్వారా ఈ వ్యాధి సంక్రమించే ఆస్కారం ఉందని అన్నారు. వీటిపై ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్షత చూపించకూడదని అన్నారు. హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితులకు ప్రభుత్వాం అందిస్తున్న వైద్య సేవలు గురించి అందరికి అవగాహన కలిగించాలని అన్నారు. హెచ్ఐవి, ఎయిడ్స్ నిర్మలకు జాతీయ హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ1097 ప్రతి ఒక్కరికు అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అద్దంకి ఔట్రిచ్ వర్కర్లు కరుణ, శ్రావణి, పిఈ లు మల్లేశ్వరి, శివ పార్వతి, పార్వతీ పాల్గొన్నారు.



సీతక్క జన్మదిన కేక్ కట్ చేస్తున్న యన్నం సురేష్

ఘనంగా ఆంధ్ర సీతక్క జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - రేపల్లె, వేమూరు

స్థానిక అంబేద్కర్ భవన్‌లో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిలర్ పీపుల్ నేషనల్ చైర్ పర్సన్ డాక్టర్ జ్ఞాన సుందరి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిలర్ పీపుల్స్ సభ్యులు యన్నం సురేష్ మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ నేషనల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఉన్నం జ్ఞాన సుందరి జాతీయ స్థాయిలో సగటున ప్రతి మనిషి కొన్ని హక్కులు కలిగి ఉంటారని అన్నారు. మానవుని హక్కులు ఎక్కడైతే భంగం కలిగి ఉంటారో అక్కడ నేను ఉన్నానని అంటూ భరోసా కల్పించి, జాతీయ స్థాయిలో అనేక సమస్యలపై పోరాడి అనేక మంది బాధితులను ఆదుకొని న్యాయం చేసే విషయంలో ఆంధ్ర సీతక్కగా ముందుండి పేద, బడుగు బలహీన వర్గాలకు చేదోడు వాదోడుగా ఉంటూ ఆమె సొంత ఖర్చులతో అనేక సమస్యలపై పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ ఉన్నం జ్ఞాన సుందరని కొనియాడారు. దళిత సంఘ నాయకులతో కేక్ కట్ చేసి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమె నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి అనేక పేద కుటుంబాలకు, ఎవరికైతే మానవ హక్కులు భంగం కలిగిందో అండగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని సీఎం న్యూస్ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్, ఎస్సీ ఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యన్నం సురేష్ అన్నారు. కార్యక్రమంలో పంతగాని కనకరత్నం, జోయ్ వంశీ, కంభం సురేష్, పెనమాల ప్రభాకర్, పోలిమెట్ల నాగేశ్వరరావు, నాగుల పాటి సుబ్బారావు, ఎన్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎత్తిపోతల నీళ్లు విడుదల

ప్రజాశక్తి - చీరాల

శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆదేశాల మేరకు మండలంలోని తోటవారిపాలెం ఎత్తిపోతల పథకం నుండి శనివారం రైతులకు సాగునీళ్లు విడుదల చేశారు. కార్యక్రమంలో ఎత్తిపోతల పథకం అధ్యక్షులు గవిని శ్రీనివాసరావు, కొత్తపేట మాజీ ఉపసర్పంచి కవుతరపు జనార్ధన్, టిడిపి మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, తేలప్రోలు నాగేశ్వరరావు, పిట్టు వెంకటరావు, గుమ్మ వెంకటేష్, లావేటి శ్రీనివాస్ తేజ, శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘనంగా సత్కారం



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న బత్తుల ట్రస్ట్ ప్రతినిధులు

ప్రజాశక్తి - చీరాల

బత్తుల సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక రోటరీ సామాజిక భవనంలో ఘనంగా ఉపాధ్యాయులను శనివారం సత్కరించారు. భారత మాజీ రాష్ట్రపతి, ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా 10మంది ఉత్తమ ఉపాధ్యాయులను బత్తుల బ్రహ్మారెడ్డి అధ్యక్షతన సత్కరించారు. ప్రముఖ కవి బీరం సుందరరావు సమన్వయం చేశారు. ఈ సందర్భంగా హైకోర్ట్ న్యాయవాది కట్టా రాజేశ్వరి మాట్లాడుతూ సమాజంలో అన్నీ వృత్తుల్ని తయారు చేసే వృత్తి ఉపాధ్యాయ వృత్తి అన్నారు. సమాజానికి దిశా నిర్దేశకులు ఉపాధ్యాయులేనని డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పొత్తూరి సుబ్బయ్య, కొణిజేటి మధుసూదనరావు, ఇమ్మడిశెట్టి అనిత, కె శ్రీలక్ష్మి, పి శ్రీనివాసరెడ్డి, రావి చంద్రశేఖర్, అంగలకుదిటి నాగవీరభద్రాచారి, వడలి రాధాకృష్ణ, కోడూరి ఏకాంబారేశ్వరబాబు, భవనం బద్రిరెడ్డి పాల్గొన్నారు.

భట్టిప్రోలు : సేవా యజ్ఞంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులకు చేయూతనిచ్చిన సందర్భంగా గురుబ్రహ్మ అవార్డును 7వ వార్షికోత్సవం సందర్భంగా చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కాకినాడలోని సూర్య కళామందిర్‌లో సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం రవి కుమార్, మహమ్మద్ అబ్దుల్ అలీమ్ చేతుల మీదుగా శనివారం స్వీకరించినట్లు ఎపి సిపిఎస్ఈఎ జిల్లా అధ్యక్షుడు గుర్రం మురళీమోహన్ అన్నారు. సేవా సంస్థ రాష్ట్ర కార్యదర్శి డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎపిఎస్ఎస్‌టిఎఫ్ అసోసియేట్ రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేసి, అందరి మన్నలను పొందినట్లు తెలిపారు. వరద ప్రాంతంలో విద్యార్థినీ, విద్యార్థులకు సేవ చేయడం అభినందనీయమని శ్రీనివాస్ కొనియాడారు. కార్యక్రమంలో సిహెచ్ నారాయణ మూర్తి, వీరబాబు, నాగమల్లేశ్వరరావు, లిఖిత్ పాల్గొన్నారు.



భట్టిప్రోలులో అవార్డులు పొందుతున్న ఉపాధ్యాయులు



విరాళం అందజేసిన సుమేధ విద్యార్థులు

చిన్నారుల ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

వరదల వల్ల నిరాశ్రయులైన బాధితులకు తాము కూడా అండగా నిలబడతామని చిన్నారులు ముందుకు వచ్చారు. మండలంలోని వలపర్ల గ్రామానికి చెందిన సుమేధ హై స్కూల్ విద్యార్థులు విజయవాడలో వరదలకు ఇబ్బంది పడుతున్న ప్రజల కష్టాలు దిన పత్రికలు, టివిల ద్వారా చూసి చలించి పోయారు. తమ పాఠశాల డైరెక్టర్ కెల్లంపల్లి ప్రమీలదేవి స్ఫూర్తితో తాము దాచుకున్న కొద్దిపాటి నగదు మొత్తాన్ని విరాళంగా అందజేశారు. సుమేధ ఎడ్యుకేషనల్ సొసైటీ తరపున డైరెక్టర్ కె ప్రమీల దేవి, హెచ్ఎం సుభాషిణి, ఉపాధ్యాయులు హైమారావు, సుందరరావు, రమ్య, అన్నపూర్ణ ప్రవల్లిక, పాఠశాల బస్సు డ్రైవర్లు రత్తయ్య, నవీన్, మాణిక్యరావు, గౌస్ లాజం రూ.1.62లక్షల నగదును ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేశారు. వరద బాధితులను ఆదుకోవటానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ప్రమీల దేవి కోరారు.



వినాయక పూజల్లో ఎంఎల్ఎ కొండయ్య

వినాయక పూజ వేడుకల్లో ఎంఎల్ఎ కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

వినాయక చవితి వేడుకల్లో ఎంఎల్ఎ కొండయ్య ప్రత్యేక పూజలు శనివారం నిర్వహించారు. విజయవాడ ఇబ్రహీపట్నం ఆర్‌కె కాలేజిలో జరిగిన గణేష్ మండపంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు.

ఇంకొల్లు : స్థానిక మిట్టపాలెంలోని రామ మందిరం వద్ద ఏర్పాటు చేసిన నటరాజ నాట్య నిలయం ప్రదర్శనలు సందర్శకులను ఆలరించాయి. శుక్రవారం అర్ధరాత్రి వరకు నిర్వహించిన భరతనాట్యం, జానపద సంగీత నాట్యాలు మిట్టపాలెం వినాయక కమిటీ ఆధ్వర్యంలో 7వ రోజు నిర్వహించారు. చీరాల, పేరాలకు చెందిన నటరాజ నాట్య నిలయం చిన్నారులు భరతనాట్యంతోపాటు జానపద నాట్యం, సంగీత నాట్యం, కూచిపూడి నాట్యాలు ప్రదర్శించి సందర్శకుల మన్ననలు పొందారు.

పర్చూరు : పర్చూరు మధ్య బజారులో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద లడ్డూ వేలం నిర్వహించినట్లు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామానికి చెందిన తులసి శేఖర్ 32కిలోల నేతి లడ్డూను వినాయక విగ్రహానికి బహుకరించారు. శుక్రవారం రాత్రి ఆ లడ్డూ వేలం నిర్వహించారు. గ్రామానికి చెందిన కోటా శ్రీనివాసరావు రూ.14 వేలకు దక్కించుకున్నారు. వేలంపాట అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చీరాల వాడరేవు వద్ద నిమజ్జనానికి తరలించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

చెరుకుపల్లి : మండలంలోని పొన్నపల్లిలో గణేష్ నవరాత్రి మహెూత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో ప్రతిరోజూ పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో 8వ రోజు లక్ష్మీ గణపతి హెూమం, అన్న సమారాధన నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరు కావాలని కోరారు.



ఇంకొల్లులో ప్రదర్శన ఇస్తున్న చిన్నారులు

వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ



కొండ మంజూరు నుంచి బయలుదేరిన సహాయ వాహనం

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని కొండ మంజులూరు దళితులు విజయవాడ వరద బాధితులకు బాసటగా నిలిచారు. తమ కష్టంలో కొంత తీసి వరద బాధితులకు అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు శుక్ర, శనివారాల్లో దళిత కాలనీలో రూ.లక్ష వసూలు చేశారు. దుప్పట్లు, టవల్స్, చీరలు కొనుగోలు చేశారు. ప్రతి కుటుంబానికి రెండు దుప్పట్లు, రెండు టవల్స్, ఒక చీర చొప్పున ప్యాకింగ్ చేసి, విజయవాడలోని సింగ్ నగర్, ప్రకాష్ నగర్, పాయకాపురం, సుందరయ్య నగర్లో శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన యువకులను కాలనీవాసులు అభినందిస్తున్నారు.

బట్టిప్రోలు : కృష్ణ వరదల కారణంగా నష్టపోయిన గ్రామాల్లో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కొల్లూరు మండలం జువ్వలపాలెం, భట్టిప్రోలు మండలం చింత మోటు గ్రామాల్లో కుటుంబానికి రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి పంపించిన వంటపాత్ర సెట్లు, టార్పాలిన్ షీట్స్ బాపట్ల జిల్లా వైస్ చైర్మన్ వసంతం వీరరాఘవయ్య శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. లంక గ్రామాల్లో వరదలకు తీవ్ర నష్టం వాటిలిందని అన్నారు. బాధితులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ప్రజలను ఆదుకోవటానికి రెడ్ క్రాస్ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని అన్నారు. కార్యక్రమాలు రెడ్ క్రాస్ వాలంటీర్లు డి వంశీ, కార్తీక్, జై చంద్ర, లక్ష్మణ్ పాల్గొన్నారు.



బాధితులకు సహాయం అందజేస్తున్న రెడ్ క్రాస్ సిబ్బంది



నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన తెనాలి వర్తక సంఘం

కొల్లూరు : మండలంలోని చిలుమూరు లంకలో వరద ముంపునకు గురైన బాధితులకు తెనాలి వెండి, బంగారం నగల వర్తక సంఘం ప్రతినిధులు 14 రకాల నిత్యవసర సరుకులు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎప్పుడు విపత్తు వచ్చిన తెనాలి నుండి నిత్యవసర వస్తువులు పంపిస్తామని అన్నారు. వరద వలన లక్షల మందికి నష్టం జరిగిందని అన్నారు. తమ సేవా సమితి ద్వారా కొద్ది మందికైనా సహాయం చేయాలనే ఉద్దేశంతో నిత్యావసరాల పంపిణీ మొదలు పెట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యుల తోపాటు చిలుమూరు లంక సర్పంచ్ నరేష్ వారన్నారు.

గుండ్లకమ్మ వంతెనపై ధ్వంసమైన రోడ్డు



వర్షాలకు గుండ్లకమ్మ బ్రిడ్జిపై గుంతలు పడ్డ రోడ్డు

ప్రజాశక్తి - అద్దంకి

ఇటీవల కురిసిన వర్షాలకు గుండ్లకమ్మ వంతెన గుళ్ళ బారింది. అద్దంకి పట్టణం నుండి పశ్చిమ ప్రాంతానికి వెళ్లే ప్రధాన గుండ్లకమ్మ వంతెనపై అడుగుకొక్క గుంట దర్శనమిస్తుంది. ప్రమాదాలు జరగకముందే సంబంధిత అధికారులు గుండ్ల కమ్మ వంతెనపై గుంతలను పూడ్చాలని వాహన చోదకులతోపాటు పాదచారులు కోరుతున్నారు. అద్దంకి ప్రాంతం నుండి దర్శి, తాళ్లూరు, పొదిలి, కనిగిరి, తదితర ప్రాంతాలకు నిత్యం లారీల ద్వారా సరుకులు రవాణా చేస్తుంటారు. పాదచారులు, వాహనదారులు ప్రయాణిస్తూ ఉంటారు. వీరందరికీ ఈ గుంతలతో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. వంతెనపై మట్టిని తొలగించడానికి నెలలు పడుతుందని స్థానిక ప్రజలు చర్చిస్తున్నారు. ఈ మట్టిని తొలగిస్తే వర్షపు నీరు కానాల ద్వారా కిందకి చేరుకుంటాయి. తొలగింపు చేయ కుండా ఉండడంతో బ్రిడ్జి గుంతలతో గుల్ల బారిపోతుంది. అధికారులు మొద్దు నిద్ర వీడి వెంటనే గుంతలను పూడ్చాలని కోరుతున్నారు.

వంతెనపై అనేక ప్రమాదాలు

గుండ్లకమ్మ వంతెనపై గుంతలతో అనేక ప్రమాదాలు జరిగాయి. రాత్రివేళలో ద్విచక్ర వాహనదారులు ప్రయాణించాలంటేనే భయాందోళనకు గురవుతున్నారు. తిమ్మాయపాలెంకు చెందిన ఇరువురు గుంతల్లో వాహనాలు పడి బలమైన గాయాలతో అనేక రోజులు మంచానపట్టారు. గుంతలు తప్పించడం కోసం పాము మెలికలు తిరిగినట్లుగా వాహనదారులు ప్రయాణించాల్సి వస్తుంది. ప్రయాణికులు, వాహన చోదకుల కష్టాన్ని గుర్తించి రోడ్డు మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు.



గుండ్లకమ్మ బ్రిడ్జిపై మట్టి కారణంగా గుంటలు



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన డిపిఎం సతీమణి రోజా

రోడ్డుప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి - కారంచేడు

జిల్లాలో వెలుగు డిఆర్‌డిఎ సంస్థలో హెచ్ఆర్ డీపీఎంగా పనిచేస్తున్న ఉసురుపాటి సుబ్బారావు భార్య రోజ చీరాల, స్వర్ణ మధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శుక్రవారం రాత్రి ఇద్దరు బైకుపై దగ్గుబాడు వెళుతుండగా ప్రమాదం జరిగినది. సుబ్బారావు హెల్మెట్ పెట్టుకొని ఉండటం వలన ప్రమాదం నుండి బయటపడ్డారు. ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిపోయారు. దీంతో సుబ్బారావు భార్య రోజాకు తలకు తీవ్రంగా గాయమైనది. ప్రమాదం జరిగిన వెంటనే హాస్పిటల్ కు తరలిస్తుండగా మార్గ మధ్యలో రోజా మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కూటమి మార్క్ ఏమిటి?

పాలనలో వేగం కనిపించడం లేదు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై నాలుగు నెలలు దాటింది. పాలనలో మార్పు ఏమిటన్నదే ఇప్పుడు చర్చగా మారింది. ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగా పాలన ఉందా? నిర్ణయాలు వేగంగా ఉన్నాయా? ప్రజాసమస్యల పరిష్కారంలో క్షేత్రస్థాయిలో ప్రజాప్రతినిధుల స్పందన ఎలా ఉంది? పాలనలో సమన్వయం ఎలా ఉందన్న దానిపైనే ఇప్పుడు మిశ్రమ స్పందన వస్తోంది. అన్నా క్యాంటీన్‌లు తెరవడం మినహా కొత్తగా తెచ్చిన పాలనాపరమైన మార్పులు ఏమిటన్నదే ప్రశ్నార్ధకంగా మారింది. పింఛను పెంపు, ఇసుక కొద్దిగా ధర తగ్గింపు.. ఇవే కొత్తగా అమలులోకి వచ్చినవి. మిగతావన్నీ గత ప్రభుత్వంలో ఎలా ఉన్నాయో ఇప్పుడూ అలాగే ఉన్నాయి. చివరికి ఇప్పటికీ జగన్ బ్రాండ్లుగా పేరొందిన మద్యం సీసాలే అమ్ముతున్నారు. ఇక దందాలు యధాతథంగా ఉన్నాయి. రేషన్ దందాలు నియోజకవర్గాల వారీగా పాలకపక్ష నేతలే చేపట్టారు. అప్పటికీ, ఇప్పటికీ తేడా ఏమీ లేదు. నేతలు మారారు. అప్పుడు వైసిపి నేతలు రేషన్ బియ్యం అమ్ముకుంటే ఇప్పుడు వాటిని తెలుగుదేశం నేతలు లాక్కొని అదే పనిచేస్తున్నారు. ఇసుక విషయం మరింత వివాదంగా మారింది. ఇసుక నిల్వలు లేవు.



ఇంకా రీచ్‌లపై కొత్త విధానం అమలులోకి రాలేదు. దీంతో పాలకపక్ష నేతలే ఇసుక తవ్వకాలకు తెరలేపారు. ఇసుక పూర్తిగా బ్లాక్‌లోకి వెళ్లింది. గ్రానైట్ రంగంలోనూ గతంలో ఏం జరిగిందో ఇప్పుడూ అదే జరుగుతోంది. ప్రభుత్వానికి రాయల్టీ కట్టకుండా దొడ్డిదారిన రవాణా చేస్తున్నారు. లారీకి ఇంతని వసూలు చేస్తున్నారు. గత ప్రభుత్వం కన్నా ఇంకా అనధికార సుంకాలు పెంచారు. నియోజకవర్గాల వారీగా లారీలకు వసూళ్లు నిర్ణయించారు. ఇవన్నీ పబ్లిక్‌గానే జరుగుతున్నాయి. వైసిపి పాలనలో సాగిన తతంగాలకూ, ఇప్పుడు జరిగే వాటికీ ఏమి తేడా లేదు. ఈ నెల 22 వరకూ అధికారుల బదిలీలకు సమయం ఇచ్చారు. దీంతో అధికారులు అనాసక్తితో ఉన్నారు. పాలనాపరంగా గట్టి నిర్ణయాలు ఏమీ తీసుకోవడం లేదు.

సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి అనారోగ్యంతో పోరాడి మృతి చెందారు. ఆయన మృతి పార్టీశ్రేణులను దిగ్భ్రాంతికి గురిచేసింది. జిల్లాలో ఆయన రాజకీయ పర్యటనలు, ఎన్నికల్లో ప్రచారాలకు వచ్చిన సందర్భాలను పార్టీ శ్రేణులు మననం చేసుకున్నాయి. అన్నిచోట్లా ఆయనకు ఘననివాళులు అర్పించారు. పలు రాజకీయపార్టీలు నేతలు, ఎమ్మెల్యేలు కూడా సంతాపం ప్రకటించారు. 1994లోనూ, 2009లోనూ సంతనూతలపాడులో సిపిఎం అభ్యర్థుల విజయం కోసం ప్రచారం నిర్వహించారు. ఆయనతో ఉన్న అనుభవాలు, జ్ఞాపకాలను జిల్లా నేతలు గుర్తు చేసుకొని నివాళులర్పించారు.

బాపట్ల జిల్లాలో వరదల కారణంగా అపార నష్టం జరిగింది. మంత్రులు పర్యటించారు. కేంద్ర బృందాలు నష్టాలను చూసి వెళ్లాయి. రాజకీయ పార్టీల నేతలు బాధితులను పరామర్శించారు. అందరూ బాధితులను ఆదుకోవాలని కోరుతున్నారు. రూ.కోట్లలో పంట నష్టం జరిగింది. రైతులకు ఆర్థిక నష్టం ఒకటైతే ఉత్పత్తుల పరంగా ఆహారం కొరతకు కారణంగా ఉంటుంది. ఏదేమైనా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉంది.

సాగునీటిపై ఏ నిర్ణయం తీసుకోలేదు. వరదలతో లక్షలాది క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతుంటే మాగాణికి నీరివ్వడానికి ప్రభుత్వం వెనుకాడుతోంది. కృష్ణాబోర్డు చెప్పినట్లు నిర్ణయాలు చేశారు. ఈ సమయంలోనూ మాగాణికి నీరివ్వకపోతే ప్రభుత్వ నిర్ణయాన్ని ఏమనుకోవాలన్నదే చూడాలి. ఈ ఏడాది కూడా నీరివ్వకపోతే సాగర్ ఆయకట్టులో వరుసగా మూడో ఏడాది కూడా పంటలు లేకుండా పోతాయి. ఇద్దరు మంత్రులూ దీనిపై దృష్టి సారించాల్సి ఉంది.

వైసిపిలో రాజకీయంగా గందరగోళం కొనసాగుతోంది. జిల్లాకు చెందిన మాజీ మంత్రి సీనియర్ నాయకుడు బాలినేని శ్రీనివాసరెడ్డి పార్టీ వీడేందుకు సిద్ధమయ్యారు. వైసిపి అధ్యక్షుడు జగన్‌తో భేటీ అయ్యాక తరువాత జరిగిన పరిణామాలూ ఇందుకు అద్దం పడుతున్నాయి. ఆయన వైసిపి కార్పొరేటర్లతో హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. భవిష్యత్‌పై స్పష్టత ఇచ్చారు. పార్టీ వీడుతున్నట్లు మాత్రం సంకేతాలు ఇచ్చారు. ఎప్పుడనే దానిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. ఆయన నిజంగా పార్టీ వీడితే మాత్రం జిల్లాలో వైసిపికి నాయకత్వపరంగా భారీ నష్టమే జరుగుతుంది. ఈ పరిణామాలు వైసిపిని అనిశ్చితిలోకి నెట్టాయి.

నిమజ్జనోత్సవంలో ఘర్షణ

- ఒకరిపై ఒకరు దాడులకు దిగిన టిడిపి, వైసిపి కార్యకర్తలు

- టిడిపికి చెందిన 10 మందికి, వైసిపికి చెందిన ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-అద్దంకి

మండంలోని ధర్మవరంలో వినాయక నిమజ్జనోత్సవంలో వైసిపి, టిడిపి నేతల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో టిడిపి చెందిన పది మందికి గాయాలవగా.. వైసిపికి చెందిన ముగ్గురికి గాయాలయ్యాయి. శుక్రవారం రాత్రి తర్వాత ధర్మవరం గ్రామంలో ఈ ఘర్షణ చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే స్పందించి రెండు గ్రూపులనూ చెదరగొట్టి గొడవను సర్దిపుచ్చారు. తీవ్ర గాయపడిన క్షతగాత్రులను ప్రథమ చికిత్స కోసం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఒంగోలులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ధర్మవరం గ్రామంలోని టిడిపికి చెందిన నాయకులు వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని శుక్రవారం నిమజ్జనంకు గ్రామంలో ఊరేగింపు చేస్తున్నారు. ఈ క్రమంలో టిడిపి శ్రేణులు, వైసిపి శ్రేణులకు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. దాడుల్లో టిడిపికి చెందిన 10 మంది నాయకులు, మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. ముగ్గురు వైసిపి నాయకులు గాయపడ్డారు. గ్రామంలో ఎలాంటి దాడులు జరగకుండా ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

ప్రశాంత పల్లెలను ఫ్యాక్షన్‌గా మార్చారు..

మంత్రి గొట్టిపాటి

ప్రశాంతంగా ఉండే పల్లెలను వైసిపి నేతలు ఫ్యాక్షన్ కేంద్రాలుగా మార్చారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ధ్వజమెత్తారు. మండలంలోని ధర్మవరంలో శుక్రవారం రాత్రి టిడిపి సానుభూతిపరులు వినాయక నిమజ్జన విగ్రహం ఊరేగింపుగా వెళుతున్న సమయంలో పథకం ప్రకారం వైసిపి నేతలు మాటువేసి విద్యుత్తు నిలిపి ముందుగానే సిద్ధం చేసుకున్న రాళ్ళు, కర్రలతో మూకుమ్మడిగా విచక్షణా రహితంగా దాడి చేయడం పిరికి పంద చర్యని అన్నారు. జగన్‌రెడ్డి ఓడిపోయినా.. రక్త చరిత్ర రాస్తూనే ఉన్నాడని అన్నారు. హత్యా రాజకీయాలు ఇకనైనా ఆపకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. బాధిత కుటుంబాలకు టిడిపి అండగా ఉంటుందని అన్నారు. నిందితులను వదిలే ప్రసక్తే లేదని అన్నారు. వైసిపి ఫ్యాక్షన్ దాడులకు ఫుల్‌స్టాప్ పెడతామని చెప్పారు. శాంతిభద్రతలను పరిరక్షిస్తామన్నారు. వైసిపి మూకల దాడిలో తలకు, కంటికి తీవ్రంగా గాయపడిన టిడిపి నేతలు యోగేశ్వరరావు, సుబ్బారావు, దేవదాసు, శ్రీను, లక్ష్మీనారాయణ, అనూరాధతో పాటు మరో ఐదుగురిని ఫోనులో మంత్రి పరామర్శించారు.

ఉత్సాహంగా క్రికెట్ ఎంపికలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒంగోలు మంగమూరు డొంక సబ్ సెంటర్ క్రికెట్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన క్రికెట్ ఎంపికలు ఉత్సాహంగా సాగాయి. అండర్-14 బాలుర క్రికెట్ జట్టు ఎంపికలకు జిల్లా నలుమూలల నుండి క్రీడాకారులు హాజరయ్యారు. ప్రకాశం జిల్లా క్రికెట్ అసోసియేషన్ పర్యవేక్షణలో జరిగిన ఎంపికలలో మాజీ రాష్ట్ర స్థాయి రంజీ క్రీడాకా రులు పర్యవేక్షకులుగా వ్యవహరించారు. ఈ ఎంపికలకు 90 మంది క్రీడాకారులు హాజరు కాగా ప్రతిభ కనబరిచిన 33 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులకు ఆదివారం కొరిశపాడు మండలం రావినూతలలో క్రికెట్ స్టేడియంలో రెండు రోజుల మ్యాచులను నిర్వహించి.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిలో 15 మందిని ఎంపిక చేయనున్నారు. ఎంపికైన క్రీడాకారులు అక్టోబర్ 1 నుండి కడప.. అనంతపురంలో జరిగే రాష్ట్ర స్థాయి మ్యాచ్‌లలో పాల్గొంటారని ప్రకాశం జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ కారసాల నాగేశ్వరావు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోహన్‌దాస్ పాల్గొన్నారు.

ఒంగోలులో మాల ఉద్యోగుల ర్యాలీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దళిత జాతిని విచ్ఛిన్నం చేసి.. విభజించు పాలించు సూత్రమే సుప్రీం కోర్టు ఇచ్చిన వర్గీకరణ తీర్పు అని జైభీమ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా మాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం హలో మాల చలో ఒంగోలు నినాదంతో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సభను నిర్వహించారు. తొలుత అంబేద్కర్ భవన్ నుండి హెచ్ సి ఎం వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, కాన్షీరాం, దామోదర సంజీవయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ భవన్‌లో జరిగిన సదస్సుకు మాల ఉద్యోగుల సంఘం సభ్యులు గోపీనాథ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జడ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పుపై ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోకుండా నిలువరించాలని, ఆ దిశగా ఉద్యమం చేయాలన్నారు. మల్లెల వెంకట్రావు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ , బీజేపీ న్యాయ వ్యవస్థ కుట్రలో భాగంగానే ఎస్‌సి వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు వచ్చిందన్నారు. వర్గీకరణ



ర్యాలీలో పాల్గొన్న మాల ఉద్యోగులు

తీర్పు చాటున క్రిమీలేయర్ కుట్ర జరుగుతోందని, తద్వారా ఎస్‌సి, ఎస్‌టి అస్పృశ్య కులాలకి ముప్పు పొంచి ఉందని దళిత జాతి గుర్తించాలన్నారు. ఎస్‌సి కమిషన్ మాజీ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ వర్గీకరణతో మేలు అని మాదిగ సోదరులు సంబర పడితే క్రిమీలేయర్‌తో మరో ప్రమాదం పొంచి ఉందన్నారు. కార్యక్రమంలో మాల మహిళ సంఘం జాతీయ అధ్యక్షురాలు మంచ రాజేశ్వరి, దళిత నాయకులు నీలం నాగేంద్రరావు, చప్పిడి వెంగళరావు, ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పలువురు దళిత నాయకులు ప్రసంగించారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు తుల్లిబిల్లి అశోక్, థామస్, అడ్వకేట్ బాబూరావు పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల ఊరేగింపులో...

ఘర్షణలకు పాల్పడితే కఠినచర్యలు

- కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి..

- ఎస్పీ తుషార్‌డూడి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వినాయక విగ్రహాల ఊరేగింపులో ఆవాంఛనీయ ఘటనల తలెత్తడానికి అవకాశం లేకుండా కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ముందస్తు చర్యలలో భాగంగా ఎస్పీ ఆదేశాలతో జిల్లా పోలీస్ అధికారులు శనివారం వినాయక విగ్రహాల కమిటీల సభ్యులతో పీస్ మీటింగ్ నిర్వహించారు.పీస్ కమిటీ మీటింగ్ లో వినాయక విగ్రహాల ఊరేగింపులలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కమిటీ సభ్యులు వ్యవహరించవలసిన తీరును గురించి, ఏవైనా ఘటనలు చోటు చేసుకుంటే పోలీస్ శాఖ తీసుకొనే చర్యల గురించి పోలీసు అధికారులు వివరించారు. పోలీస్ శాఖ సూచనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో వినాయక విగ్రహాల ఊరేగింపు, నిమర్జనం కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేశామన్నారు. గతంలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకున్న లేదా ప్రస్తుతం ఏవైనా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకునే అవకాశం ఉన్న విగ్రహాల యొక్క జాబితాను సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఆ జాబితాలో ఉన్న విగ్రహ కమిటీ సభ్యులతో సంబంధిత పోలీస్ అధికారులు పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఏవైనా విగ్రహాల వద్ద ఘర్షణలు చోటు చేసుకునే అవకాశం ఉంటే కమిటీ సభ్యులు ముందుగానే స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100, 112 నెంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. ఇతరులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయరాదన్నారు. కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఎవరైనా ఘర్షణలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలకు ఉపక్రమించవలసి వస్తుందన్నారు. పోలీస్ శాఖ సూచనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో వినాయక విగ్రహాల ఊరేగింపు నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు.